అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com
# అక్షరకలం
తెలుగు దినపత్రిక
aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 277 | 18-11-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

వివరాలు 2 లో..



సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా



- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి
- ప్రభుత్వ బృందం అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

**సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పన పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది.**

బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం



తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటు ంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి



2 లో..

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
- కేంద్ర, రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు

2లో



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది.



2

## సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

- ఐబొమ్మ రవి అరెస్ట్‌తో అప్రమత్తం కావాలి
- పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ
- కమిషనర్‌ను కలిసి అభినందించిన చిరంజీవి తదితరులు

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు



2 లో..

పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు.



6 లో..

## సౌదీ ప్రమాదంలో విద్యానగర్‌లో విషాదం

ఒకే కుటుంబానికి చెందిన 18మంది మృతి
కుటుంబీలకు కిషన్ రెడ్డి, పిసిసి చీఫ్‌ల పరామర్శ

## అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

### హైదకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు . ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళ్తున్నారు.



2 లో..

## మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

6 లో..

అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

### డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

### మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత

### బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు

### మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు

### మక్కాకు వెళుతుండగా ప్రమాదం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల



ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

### వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహాకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

### ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు

### సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

### కేంద్ర, రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు

వరంగల్, అక్షరకలం ప్రతినిధి

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

### రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు

### బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ

### పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి

### 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు

### కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే..



మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

## సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

### ఐబొమ్మ రవి అరెస్‌తో అప్రమత్తం కావాలి

### పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ

### కమిషన్‌ను కలిసి అభినందించిన చిరంజీవి తదితరులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సినీ ఇండస్ట్రీ మీద చాలామంది ఆధారపడి ఉన్నారని వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ అనంతరం చిరంజీవి మాట్లాడారు. అంతకుముందు సౌదీ ప్రమాదంలో మృతులకు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ పైరసీ నుంచి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూనే ఉన్నాం. ఇండస్ట్రీ మీద పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్షల మంది ఆధారపడి ఉన్నారు. లైట్‌బాయ్ దగ్గర నుంచి పెద్దపెద్ద డైరెక్టర్ల వరకూ ఇండస్ట్రీపై ఆధారపడి ఉన్నారు. ఇంతమంది కష్టాన్ని ఒకడు దౌర్జన్యంగా దోచుకోవడం.. తిరిగి పోలీసులకే సవాలు విసరడాన్ని తట్టుకోలేకపోయాం. ఇలాంటి సమయంలో గత సీపీ సీవీ ఆనంద్ అనంతరం సజ్జనార్ చాలా కృషి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజలు కూడా సినిమా తమదిగా భావించాలి, పైరసీ చూడొద్దు. ఈ ఏడాది కూడా చాలా సినిమాలు పైరసీ చేశారు. దీనివల్ల ఎంతో నష్టం జరిగింది. త్వరలో రాజమౌళి గొప్ప సినిమా తీయనున్నారు. అప్పుడు మన ఖ్యాతి ఖండాంతరాలు విస్తరిస్తుంది. ఆ సమయంలోను పైరసీ పెనుసవాలుగా ఉంటుంది. ఇండస్ట్రీ బాధను అర్థం చేసుకున్నందుకు పోలీసులను అభినందిస్తున్నట్లు చిరంజీవి అన్నారు. పోలీసులకు ధన్యవాదాలు. ఇది సినిమాలో సూపర్ హిట్ సన్నివేశంలా ఉంది. విలన్ ఛాలెంజ్ చేస్తే రెండు నెలల తర్వాత హీరో అతడిని కటకటాల వెనక వేసినట్లు ఉంది. భస్మాసురుడి హస్తంలా తన తలమీద తనే చేయిపెట్టుకున్నాడు. పోలీసులతో ఆటలొద్దు. ఈ సందర్భంగా ఒక్కటే చెప్పాలనుకుంటున్నా.. ఏదీ ఉచితంగా రాదు. ఒకవేళ అలా వస్తే దాని వెనక పెద్ద ప్రమాదం పొంచి ఉంటుంది. అది చావు వరకూ తీసుకెళ్తుంది. 'సినిమాలేగా ఏముంది ఫ్రీగా చూస్తున్నాం' అని అందరూ అనుకుంటున్నారు. పైరసీ చేసే వాళ్లేం సంఘసేవ చేయడం లేదు. పెద్దపెద్ద సర్వర్లు ఉపయోగించి పైరసీ చేస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? మేము వాళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు.. మా సినిమాలను పైరసీ చేసి సంపాదిస్తున్నారు. అంటే మీరు ఇస్తున్నారు. మీ వ్యక్తిగత డేటాను అమ్మడం వల్ల ఇస్తున్నారు. ఈ పర్సనల్ డేటా అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. మీ పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ ఉంటే చాలు మీరు సైబర్ బారిన పడతారు. ఈ డేటాను క్రిమినల్స్‌కు అమ్ముతున్నారు.

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం


### జూబ్లీహిల్స్ ఫలితమే నిదర్శనం

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### మిర్యాలగూడలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్

మిర్యాలగూడ,

మరో 15 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది రుజువైందని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రింగురోడ్డు పనులకు మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక పార్టీకి డిపాజిట్ గల్లంతైందని.. మరో పార్టీ కుటుంబ కలహాలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారి ద్వారా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో మిర్యాలగూడ ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రూ.180.25 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు మంత్రులు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి సింగిల్ రోడ్డును, డబుల్ రోడ్డుగా చేస్తామని పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మిర్యాలగూడ కేఎన్ఎం డిగ్రీ కాలేజీని.. ప్రభుత్వ కాలేజీగా మార్చింది తామేనని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ దక్కలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలను విమర్శించేందుకు కూడా తమకు నోరు రావట్లేదని దెప్పిపొడిచారు. తెలంగాణలో మరో 15 ఏళ్లు తామే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యకర్తల కృషి కారణమన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర చెల్లించడంతోపాటు 48 నుంచి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఉత్తమ్ తెలిపారు.



# 19న అన్నదాత సుఖీభవ కింద నిధులు జమ

## కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత

## అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి,**

ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది.ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

# నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం



**తిరుమల**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా వి డుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉం చుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

# సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

## సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి, సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

# బిజెపి, బిఆర్ఎస్ తీరుపై ప్రజల్లో ఆగ్రహం







## ఉప ఎన్నిక ఫలితమే ఇందుకు నిదర్శనం

## కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి

## కెటిఆర్ అతిగా ఊహించుకోవడం వల్లనే దెబ్బ

**హైదరాబాద్,**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని భావిస్తున్న భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడం పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లలో ఐదు శాతం వరకు తగ్గిపోవడం ఏమిటి? బీజేపీ ఈ దుస్థితికి అంతర్గత కలహాలు ప్రధాన కారణమని భావించ వచ్చు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. సిఎం రేవంత్ నేరుగా ప్రస్తావించిన సమస్యలపైనా ఎదురుదాడితో పక్కదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో రాష్ట్ర సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. పక్కరాష్ట్రం ఎపిలో బిజెపి నుంచి కేంద్ర మంత్రులు వచ్చి వాలుతున్నారు. చంద్రబాబు ఏది కోరితే అది చేసి పెడుతున్నారు. విజినరీ బాబు అంటున్నారు. విశాఖ ఉక్కు, అమరావతి, తుఫాన్ సాయం, పంటల కొనుగోళ్లు, మిర్చి రైతుల సమస్యలు ఇలా ఒక్కటేంటి..ఏది అడిగిన కాదనకుండా కేంద్రం ఎస్ సమాధానంతో సిద్దంగా ఉంది. తెలంగాణలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్కపనీ కావడం లేదు. పనులన్నవి ప్రజలకు సంబంధించినవి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉండడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కేంద్రమంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కాంగ్రెస్‌ను తిడుతూ కూర్చోవడం తప్ప ఒక్కటంటే ఒక్కటి ప్రజలు గుర్తించే పనులు చేయడం లేదు. జూ÷–బలీహిల్‌లో అందుకే బిజెపి అడ్రస్ లేకుండా పోయింది. కేంద్రమంత్రిగా ఇది కిషన్ రెడ్డి సిగ్గుపడాల్సిన విషయం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్‌లో వచ్చిన ఓట్లు 35 శాతం మాత్రమే. అప్పుడు బీఆర్ఎస్‌కు దాదాపు 44 శాతం ఓట్లు వచ్చాయి. అంటే, కాంగ్రెస్ కంటే దాదాపు 9 శాతం అధికం. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 14 శాతం పైగా ఓట్లు వచ్చాయి. ఇప్పుడు 9 శాతంలోపే. ఈసారి బీజేపీ డిపాజిట్ కూడా కోల్పోయింది. 2023 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ పార్టీకి దాదాపు పదహారుశాతం ఓట్లు పెరిగాయి. అప్పటితో పోలిస్తే బీఆర్ఎస్, బీజేపీలకు కలిపి 11 శాతం ఓట్లు తగ్గాయి. ఇవన్నీ కాంగ్రెస్‌కు బదిలీ అయ్యాయని భావించాలి. గత ఎన్నికల్లో మజ్లిస్ పోటీ చేయగా, ఇప్పుడు ఆ పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. దీంతో మరో ఐదుశాతం ఓట్లు కాంగ్రెస్ కు కలసి వచ్చాయి. అధికారంలో ఉన్న పార్టీలకు ఉప ఎన్నికల్లో కొన్ని అనుకూలతలు ఉంటాయి. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి 51 శాతం ఓట్లు లభించడం విశేషమే అని అంగీకరించాలి. ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి ఐదు శాతం వరకు అనుకూలతల వల్ల లబ్ది చేకూరుతుంది. కాంగ్రెస్‌కు 16 శాతం వరకు పెరిగినందున ఆ విజయాన్ని గుర్తించవలసిందే. బిహార్ ఎన్నికల్లో అంచనాలకు మించి స్వీప్ చేసిన బీజేపీకి తెలంగాణలో ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ఆ పార్టీ అధిష్ఠానం ఆలోచించు కోవాలి. ఉత్తరాదిన తిరుగులేని శక్తిగా ఎదిగిన బీజేపీ దక్షిణాదిలో ఎందుకు ఆపసోపాలు పడుతోందో ఆలోచించుకోవాలి. ఇక్కడ జనం నాడిని ఎందుకు అందుకోలేకపోతున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తామే అధికారంలోకి వస్తామన్న అతి విశ్వాసంతో ఉన్న బీఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ ఫలితం గుణపాఠం కావాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్ తక్కువగా అంచనా వేశారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రిని కేటీఆర్ తరచుగా కించపరుస్తూ రెచ్చగొట్టారు. రాజకీయంగా ఉండాల్సిన వైరాన్ని వ్యక్తిగత వైరంగా మార్చారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తించడానికి కూడా బిఆర్ఎస్ నేతలు అంగీకరించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అంతులేని వ్యతిరేకత నిజమే అయితే జూబ్లీహిల్స్‌లో 51 శాతం ఓట్లు రావడం ఎలా సాధ్యం అని బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఓటమి తరవాత కేసీఆర్ కుటుంబం ఇంకా నేల మీదకు దిగి రాలేదని గ్రహించాలి. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితం కావడంతో పార్టీలో అంతా తానే అన్నట్టుగా గత రెండేళ్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారు. అయినా ప్రజల అభిమానాన్ని మాత్రం ఆయన చూరగొనలేక పోతున్నారు. కేటీఆర్‌లో ఇంకా అహంభావం ఛాయలు పోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2023 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ గెలవలేదు. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాలేదు. కొన్నిచోట్ల పోటీ కూడా చేయలేదు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నిక. కర్మ మనల్ని వెంటాడుతుందని కేటీఆర్ సొంత చెల్లి కవిత తాజాగా వ్యాఖ్యానించారు. గతంలో అహంభావంతో వ్యవహరించినందునే ఇప్పటి దుస్థితి అని తెలుసుకోకుండా ఇప్పటికీ త్వరలోనే అధికారంలోకి వస్తాం, మీ సంగతి తేలుస్తాం అని ప్రగల్భాలు పుకుతున్నారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో 16 వేల ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ గెలవడానికి ఆంధ్రా మూలాలు ఉన్న ఓటర్లు కూడా కారణం. భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి బీఆర్ఎస్ సిద్ధపడిందని కేసీఆర్ కుమార్తె కవిత బహిరంగంగా చెప్పిన తర్వాత ముస్లింలు బీఆర్ఎస్‌కు దూరమయ్యారని అనుకోవాలి. సిఎం రేవంత్ అన్నట్లుగా యూట్యూబ్ చానళ్లు పెట్టించి, వాటిల్లో అనుకూలంగా ప్రచారం చేయించుకుంటూ అదే నిజమని కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారు. ప్రస్తుత ఉప ఎన్నిక సందర్భంగా కూడా బీఆర్ఎస్ అనుకూల సోషల్ మీడియా వేదికలు ఊదరగొట్టాయి. అయినా ప్రయోజనం కలగలేదు. మీడియా అయినా, సోషల్ మీడియా అయినా రాజకీయ పార్టీలకు కొంత నష్టం చేయగలవే గానీ, ఎన్నికల్లో ఏదో ఒక పార్టీని గెలిపించలేవు. కేటీఆర్ ఇదే వైఖరితో ఉంటే భవిష్యత్తులో కూడా ఫలితాలు ఇంతకు భిన్నంగా ఉంటాయని భావించలేం. కేసీఆర్ క్రియాశీలంగా వ్యవహరించలేకపోతే బీఆర్ఎస్ పరిస్థితి మరింతగా దిగజారడం ఖాయం.

# పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఆపరేషన్ సక్సెస్

## అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి,**

పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం, హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతోషం వ్యక్తంచేశారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. వారంతా పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలు విడుదలైన రోజే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. దీనివల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహాయజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్‌సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన



తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం చేసిన ఆపరేషన్ విజయ వంతమైంది. ఈ ఆపరేషన్‌లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వి.సి.సజ్జనార్‌కి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. బెట్టింగ్ మాఫియా, పోంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటివల్ల ప్రజలు ఏవిధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో చైతన్యపరుస్తున్నారు. పోంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏవిధంగా మోసానికి గురై నష్టపోతున్నారో ఆయన ఓ సందర్భంలో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోన్రూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని పవన్‌కల్యాణ్ ప్రశంసించారు. పైరసీతో సినీరంగానికి చాలా నష్టం జరిగిందని, దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# తెలంగాణ పోలీసుల కృషి అభినందనీయం

## సజ్జన్నార్‌ను కలిసి అభనిందంచిన నాగార్జున

**హైదరాబాద్,**

పైరసీని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీనటుడు నాగార్జున అన్నారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో సినీ ప్రముఖుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డిజిటల్ అరెస్ట్ గురించి నాగార్జున మాట్లాడుతూ తమ కుటుంబంలోనూ ఒకరిని సుమారు రెండు రోజులుపాటు నిర్బంధించారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చేలోపు వారు తప్పించుకున్నారన్నారు. తెలంగాణ పోలీసులకు అభినందనలు. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన తర్వాత చెన్నై నుంచి నా స్నేహితుడు ఫోన్ చేసి ఇక్కడ మేం చేయలేనిది అక్కడ మీరు చేశారన్నాడు. కేవలం రూ.20కోట్ల కోసం నిందితులు ఇదంతా చేయడం లేదు. పైరసీ వెనుక అంతర్జాతీయ ముఠా ఉంది. 50లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా వారికి చేరింది. ఇది బిగ్ ట్రాప్. ఉచితంగా సినిమాలు చూపించాలనేది వారి ఉద్దేశం కాదు. దీనిలో రూ.వేల కోట్లు దోచేసే పెద్ద ప్లాన్ ఉంటుంది. సినిమాలు ఫ్రీగా చూస్తున్నామని అనుకోవద్దు.. దాని వెనుక ఉన్న పెద్ద మోసాన్ని గమనించాలని నాగార్జున అన్నారు. తెలంగాణ పోలీసులు సినీ పరిశ్రమకు చెందిన వారి పరిస్థితి మరికొంత మెరుగుపడేలా చేశారని నిర్మాత సురేశ్‌బాబు అన్నారు. పైరసీ సినిమాలు చూడొద్దని.. ఏదీ ఉచితంగా రాదని చెప్పారు. మన డేటా వారి వద్ద ఉండటంతో ఎన్నో నేరాలకు పాల్పడతారన్నారు. ఉచితంగా సినిమా చూడటం వల్ల ఇవన్నీ జరుగుతాయని సురేశ్‌బాబు అన్నారు.

# సౌదీ ఘటనపై జై శంకర్ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,**

సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులకు జరిగిన ప్రమాదంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు జై శంకర్. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని జై శంకర్ ప్రార్థించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మయూరభట్టు సూర్యశతకమ్

సంస్కృత సాహిత్య ప్రపంచంలో చాణక్యుడి 'చాణక్య శతకమ్' భర్తృహరి విరచిత 'సుభాషిత త్రిశతి' (నీతి, శృంగార, వైరాగ్య శతకాలు), బాణభట్టు రచించిన 'చండీశతకమ్' ప్రసిద్ధాలు. అయితే మరో గొప్ప శతక కవీ ఉన్నాడు. ఆతడే మయూరభట్టు. తాను రచించిన ఒక్క 'సూర్యశతకమ్'తోనే విశిష్టకవిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించినాడు. బిభ్రాణా వామనత్వం ప్రథమమథ తథై వాంశవః ప్రాంశవోవః.. కృచ్ఛాణ్యుచ్ఛాయ హేలోపహసిత హరయే హారిదశ్వా హరన్తు' (సూ.శ.శ్లో.7)– విష్ణువు వలెనే తొలుత వామనత్వాన్ని ధరించి (చిన్నవిగా ఉండి), తర్వాత దీర్ఘమైనవై దేవతల శత్రువైన బలి చక్రవర్తి సామ్రాజ్యాన్ని లాగివేసుకున్నట్టుగా –చీకటి నుంచి విశ్వాన్ని విడిపిస్తూ వ్యాపిస్తున్న సూర్య కిరణాలు మీ (అంటే లోకుల) కష్టాలను హరించుగాక %–% అని కోరుతున్న ఈ శ్లోకం మయూరభట్టు రచించిన 'సూర్య శతకమ్' లోనిది. ఇటువంటి అద్భుత భావనలతో నూరు శ్లోకాలున్న ఈ శతకమ్‌లోని సగం శ్లోకాలను వేర్వేరు కాలాల్లోని ప్రసిద్ధ ఆలంకారికులు, వైయాకరణులూ, నిఘంటు కర్తలూ, వివిధ కవుల శ్లోకాల సంకలనకర్తలూ తమ తమ గ్రంథాల్లో ఉదహరించినారంటే– మయూరభట్టు 'సూర్య శతకమ్' ఎంతటి గొప్ప గౌరవమున్న రచనో తెలుస్తున్నది. ఈ 'సూర్యశతకమ్'తో పాటు 'సూర్యదండకమ్', 'మయూరాష్టకమ్', 'మయూర ముక్తకాలు' మయూరభట్టు రచనలేనని పండిత పరిశోధకులు తేల్చిచెప్పినారు. గుప్తవంశరాజుల తర్వాత– దక్షిణాన నర్మదానది వరకూ విస్తరించిన పుష్యభూతి (వర్ధన) వంశ విశాల సామ్రాజ్యంలో 'ప్రీతికూట' (ఇప్పుడిది బీహార్‌లో గంగా, సోన్ నదుల సంగమస్థలంలో,



దేవ్ పట్టణానికి 55 కి.మీ.దూరంలో ఉంది) అనే గ్రామంలో కవి మయూరుడు జన్మించినాడని అంటుంటారు. అక్కడి శాకలద్వీపీయ బ్రాహ్మణులు తాము మయూరభట్టు వంశస్థులమని చెప్పుకొంటుంటారు. ఇంతేకాకుండా గౌరవసూచకంగా ఆ గ్రామం పేరు 'మయూర్'గా మారింది. ఇప్పుడు 'పీరూ'గా పిలవబడుతున్న ఈ గ్రామంలో మయూరకవి పేరుతో సూర్యపూజల పరంపర కొనసాగుతూ ఉంది. క్రీ.శ.14వ శతాబ్దివాడైన బహుముఖ ప్రజ్ఞావంత విద్వాంసుడూ, వైద్యుడూ అయిన శారంగధరుడు పూర్వకవులు రాసిన 4,689 శ్లోకాలను ఒక సంకలనంగా మార్చిన 'శారంగపద్ధతి' గ్రంథంలో 10వ శతాబ్దికి చెందిన నాటకకర్తా, ఆలంకారికుడు రాజశేఖరుడిదిగా చెప్పబడుతున్న– 'అహెూ! ప్రభావో వాగ్దేవ్యాః యన్మాతంగా దివాకరః శ్రీహర్ష స్వాభవత్సభః సమో బాణ మయూరయోః' %–% ఆహా! వాగ్దేవి ప్రభావమెంత గొప్పనైనది, మాతంగుడు (తక్కువ కులంవాడు) అయినట్టి దివాకరుడు– బాణ మయూర కవులతో సమంగా హర్షవర్ధనుడి ఆస్థానంలో సభ్యుడైనాడు %–% అనే శ్లోకం ప్రకారం మయూరభట్టు సమ్రాట్ హర్షవర్ధనుడి– ఆస్థానకవి అనీ, బాణుడికి సమకాలికుడనీ తెలుస్తున్నది. బాణుడు తాను రాసిన 'హర్ష చరితమ్' గ్రంథంలో తనకున్న 44 మంది బాల్యమిత్రుల్లో మయూరుడు ఒకడనీ, 'జాంగులికో మయూరచ్చ' మయూరుడు వృత్తి చేత సర్పవైద్యుడనీ పేర్కొన్నాడు. హర్షవర్ధన మహారాజు పరిపాలనాకాలం (క్రీ.శ.606–647) కనుక మయూరకవి కాలం క్రీ.శ.7వ శతాబ్ది. మయూరుడు సర్పవైద్యుడిగా ఉంటూనే 'చాటుశ్లోకా'లను అద్భుతంగా, ఆశువుగా అవలీలగా చెప్పేకవిగా పండితుల దృష్టిలో పడి హర్షవర్ధన మహారాజు మన్ననలు పొంది ఆస్థానంలో బాణుడి సరసన చేరాడు. మయూరుడి సోదరిని బాణభట్టు పరిణయమాడగా అతడికి శ్వశురు(బావమరిది)డై దగ్గర బంధువైనాడు. 'సూర్యశతకమ్' రచన వెనుక: విధివశాత్తుగానో, శాపవశాత్తుగానో మయూరుడు కుష్ఠువ్యాధిగ్రస్థుడైనప్పుడు ఆత్మీయులెవరో %–% సూర్యదేవారాధనతోనే నీవు వ్యాధిముక్తుడివవుతావని చెప్పగా మయూరుడు 'సూర్యశతకమ్' రచనను ప్రారంభించి, పూర్తిచేసి కుష్ఠువ్యాధి విముక్తుడైనాడని ఒక కథనం. తన అంధత్వం పోగొట్టుకోవడానికి మయూరుడు ఈ శతకరచన చేసినాడని మరో కథనం. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాల్లో ఉన్న 'దేవ్' పట్టణంలో ఉన్న సూర్యదేవాలయంలో మయూరుడు ఆ కాలంలో తపస్సు చేస్తూ ఈ శతక రచన చేసి మళ్లీ ఆరోగ్యవంతుడైనాడనీ ఇంకో కథనం. 'శీర్ణఘ్రాణాంఘ్రిపాణీ%ొా% (సూ.శ.శ్లో.6) (శిథిలమై విడిపోయిన ముక్కులు, పాదాలూ, హస్తాలూ కలవరూ, వ్రణాలున్న అవయవాలో, ఘరఘరల కంఠస్వరాల పలుకులతో %–% అనేక పాపాల ఫలితంగా ఈ రోగాలతో బాధపడేవారిని ఏ సూర్యుడు మళ్లీ ఎప్పటిలాగే ఆరోగ్యావయవాలను కూరుస్తాడో, ఆ సూర్యుడి కిరణాలు పాపవినాశ మొనరించుగా–) అనే ఈ శ్లోకాన్ని మయూరుడు కుష్ఠువ్యాధి నుంచి విముక్తికే రచన చేసినాడనే కథనానికి బలం చేకూరుస్తున్నది. 'సూర్యశతకమ్' ప్రశస్తి: మయూరుని 'సూర్యశతకమ్'లోని శ్లోకాలను రాళ్లపై చెక్కించిన కీర్తిగౌరవాలు తమిళనాడు రాష్ట్రానికి చెందుతాయి. కాంచీపురంలో 11వ శతాబ్దంలో నిర్మించిన 'కచ్ఛలే(పే)శ్వరస్వామి' గుడిలో ఒక స్తంభంపై 'సూర్యశతక' శ్లోకాలు మయూర విరచితమైనవి ఆరు కన్పిస్తున్నాయి. మొత్తం నూరు శ్లోకాలను చెక్కిస్తే చోళ, చాళుక్యరాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలలో చెరిగిపోయి ఈ ఆరు శ్లోకాలే మిగిలినాయని పురావస్తు శాఖాధికారులు చెప్తున్నారు. ఇంతేకాకుండా శ్రీనాథాది మహాకవులు ఈ మయూర శతకంలోని నచ్చిన శ్లోకాలను అనువదించి తమ కావ్యాల్లో చేర్చుకున్నారు. ఈ 'సూర్యశతక–ప్రేరణతో జగన్నాథ పండితుడు, ఏనుగు లక్ష్మణకవి మున్నగువారు ఆరుగురు సంస్కృతంలో సూర్య శతకాలు రచించారు. మయూరభట్టు 'సూర్యశతకమ్': మయూరభట్టు రచించిన ఈ 'సూర్యశతకమ్' గొప్ప స్తోత్రకావ్యమై శాశ్వత గౌరవకావ్యంగా (%జశ్రీఖుంంఅఎ%గా) కావ్య ప్రపంచంలో తనదైన చోటు సంపాదించుకున్నది. ఇందులో ఆరు విభాగాలున్నాయి. 1.'ప్రభా' (సూర్యకాంతి)లో 43 శ్లోకాలుబీ 2.'అశ్వాలు'లో 6 శ్లోకాలుబీ 3.'అరుణుడు' (సారథి)లో 12 శ్లోకాలుబీ 4.'రథం'లో 11 శ్లోకాలుబీ 5.'సూర్యమండలం'లో 8 శ్లోకాలుబీ 6.'రవి'లో 20 శ్లోకాలు– ఇట్లా ఆరు విభాగాల్లో మొత్తం నూరు శ్లోకాలున్నాయి. 'శ్లోకా లోకస్యభూత్యై.. ' అనే శ్లోకం నూటా ఒక్క శ్లోకంగా కనిపిస్తుంది. కానీ, ఇందులో మయూరభట్టు కవితా ముద్రలేదనీ, ఇది– ప్రక్షిప్త శ్లోకమనీ పండితవర్గాలు తేల్చేసినాయి. కవి మయూరుడు %–% గంభీరమైన నడకతో సాగే స్రగ్ధరావృత్త ఛందస్సును ఎన్నుకొని, ఓజో గుణంతో క్లిష్ట పదగుంఫనతో, దీర్ఘసమాసభూయిష్ఠంగా, ఆవేశవేగంగా నడిచే గౌడీరీతి రచనా పద్ధతిలో 'జమ్భారాతీభకుమోద్భమివ దధతః సాన్ద్రసిందూరేణుం' అంటూ తన 'సూర్యశతకమ్' రచనను ప్రారంభించాడు. 'విస్తీర్ణం వ్యోమదీర్ఘాః' (శ్లో. 17) అనే శ్లోకంలో సూర్యోదయం కాగానే ఆకాశాదుల వైశాల్యం కనబడుతుందని అంటాడు. సూర్యదేవుడు తన దీప్తితో అన్ని ద్వీపాలకు దీపం వంటివాడనీ ఇంకో శ్లోకంలో చెప్తాడు. ఒక శ్లోకంలో ప్రాతః సూర్యకాంతిని చిత్రకారుని కుంచెతో పోలుస్తాడు. 'మీలచ్ఛక్షుర్విజిహ్మశ్రుతి' (శ్లో.31) అనీ లోకంలో కాలసర్పం కరిచి పడిపోయినవాళ్లను సర్పవైద్యుడు తన వైద్యంతో బాగుచేసి లేపినట్టుగా– నిద్రలో మైమరిచి ఉన్న ప్రాణులను సూర్యతేజస్సు లేపుతుందని చెప్తూ తన సర్పవైద్య స్వభావాన్ని చెప్పకనే చెప్తాడు.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

### బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

### మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,**

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

**హైదరాబాద్,**

ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్విట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (%దీ=ూ%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకొవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# కవిత కొరివి దెయ్యంలా దాపురించింది.!.

**మెదక్,**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయంను సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు.. గెలుస్తామని భావించిన జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపై శ్రేణులు అంతర్గతంగా దీనిపై ఎక్కడ మిస్టెక్ చేశామో.. అన్నదానిపై పోస్ట్ మార్టం ప్రారంభించారు. మరోవైపు పుండు మీద కారం అన్నట్లు కవిత ట్విట్లు, తన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ ను ముప్పుతిప్పలు పెడుతుంది. ఈ క్రమంలో మెదక్ పర్యటించిన కవిత.. హరీష్ రావు, కేటీఆర్ లపై మరోసారి సెటైర్లు వేసి సంచలన వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ పార్టీ ఓటమికి హరీష్ రావు కుట్రలు చేశారని, కేటీఆర్ సోషల్ మీడియా నుంచి బైటకు రావాలని ప్రజల్ని కలుసుకుని వారి సమస్యల్ని తెలుసుకొవాలని సూచించారు. మరోవైపు కవిత.. హరీష్ రావు, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీపై చేసి ఆరోపణల్ని మెదక్ బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మీడియా సమావేశంలో కవితను ఏకీపారేశారు. అక్రమ సంపాదనలతో లిక్కర్ దందాలు చేసి ..బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణం అయింది కవిత కాదా?.. అంటూ ఏకీపారేశారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం కవిత ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతా అంటే.. ఇక నుండి ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలను బాగు చేయాలని కవిత ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నా అని అంటున్నారని.. ప్రభుత్వ అసమర్థతలను, తప్పిదాలను ఎత్తి చూపి, గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేయాలి కానీ రిక్వెస్ట్ చేయడం ఏంటని.. దీనితోనే కవిత.. కాంగ్రెస్ తో కుమ్మక్కైయిందని స్పష్టంగా తెలుస్తోందన్నారు. అదే విధంగా.. కవిత పోరాటం ఎవరి మీద అని..ఏకీపారేశారు. అదే విధంగా.. తిన్నింటి వాసాలు లెక్క పెడుతుందని, మీకు పదవులు ఇచ్చిన కన్నతల్లి లాంటి పార్టీ మీద, కన్న తండ్రిపై విమర్శలా? అంటూ మెదక్ నేతలు కవితపై ఫైర్ అయ్యారు. ఇంత దిగజారుడుతనం అవసరమా.. అంటూ ఏకీపారేశారు.

# రెచ్చిపోయిన అమ్మాయిలు..

**జలంధర్,**

దేశంలో అమ్మాయిల భద్రతకే కాదు.. ఇక మీదట అబ్బాయిల భద్రత కూడా పెనుసవాల్ గా మారిందని చెప్పుకొవచ్చు. మనం డైలీ అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వార్తలలో ఉంటున్నాయి. కామంధులు పసిపాపనుంచి పండు ముసలి వరకు ఏ ఒక్కర్ని వదలడంలేదు. మొత్తంగా ఇటవల ఇంటి నుంచి బైటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే వరకు కూడా పెద్ద టెన్షన్ గా మారింది. ఈ క్రమంలో ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వార్తలలో ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

# ఏపీ ఇంధన రంగంలో కొత్త శకం

### ఇంధన రంగానికి సైబర్ కవచం

### విద్యుత్ వ్యవస్థల రక్షణకు ముందుకు

### సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు

### వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఏపీ కీలక ఒప్పందం

**విశాఖపట్టణం**

ఇంధన భద్రత, సైబర్ రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను పటిష్ఠం చేయడంతో పాటు, వాటికి సైబర్ దాడుల నుంచి రక్షణ కల్పించడమే లక్ష్యంగా 'సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్' (%జజుజ=జ%) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. విశాఖపట్నంలో శనివారం జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) మధ్య ఈ కీలక ఒప్పందం కుదిరింది. ఈ కేంద్రం ఏర్పాటు ద్వారా ఇంధన రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే, సైబర్ భద్రతా ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఇంధన రంగంలో సాంకేతికత వినియోగం ఎంత ముఖ్యమో, సైబర్ రక్షణ కూడా అంతే కీలకమని ఉద్ఘాటించారు. "ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో 160 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. అయితే, విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే కాదు, దానిని ప్రజలకు అతి తక్కువ వ్యయంతో, సురక్షితంగా అందించడం కూడా ప్రభుత్వ బాధ్యత. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలను గణనీయంగా తగ్గించాలి. అప్పుడే ఈ రంగంలో సుస్థిరత సాధ్యమవుతుంది" అని ఆయన వివరించారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగానికి విద్యుత్ అత్యవసరమని, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వికేంద్రీకృత ఉత్పత్తి విధానాలపై దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. "ఎక్కడికక్కడే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. తద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను తగ్గించి, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చవచ్చు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి వినియోగాన్ని పెంచిన అనుభవం మాకుంది. ఇప్పుడు అదే స్ఫూర్తితో, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ఇంధన వ్యవస్థలను తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు డబ్ల్యూఈఎఫ్ ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతోందన్నారు. "విశాఖకు 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను తీసుకురావాలన్న మా కల సాకారమైంది. అయితే, ఇలాంటి డేటా సెంటర్లకు నిరంతరాయంగా, తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించడం ఒక పెద్ద సవాలు. అధిక ధరలకు విద్యుత్‌ను అందిస్తే పెట్టుబడులపై ప్రభావం పడుతుంది. అందుకే సీఎం చంద్రబాబు ఆధునిక టెక్నాలజీతో తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించారు. ఈ రోజు ఏర్పాటు చేస్తున్న సైబర్ రెజిలియన్స్ సెంటర్, మన విద్యుత్ వ్యవస్థలకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది" అని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఈ తరుణంలో మన విద్యుత్ గ్రిడ్లు, వ్యవస్థల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ మాట్లాడుతూ, ఏపీ ప్రభుత్వ ముందుచూపును ప్రశంసించారు. "ఏఐ వంటి సాంకేతిక విప్లవం చోటుచేసుకుంటున్న ఈ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అనేది అత్యంత కీలకమైన అంశం. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవడం అభినందనీయం. భారత్‌లో ఇంధన రంగంలో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయి. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఇలాంటి భద్రతా కేంద్రాలు ఎంతో అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

**విశాఖపట్టణం,**

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం – డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (%ూజువీ%) కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ లిస్టు విడుదల

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఈ వివరాలను అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా వెల్లడించారు. పది జట్లు తమకు అవసరమైన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి.అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది.




2. చెన్నై సూపర్ కింగ్స్
రిలీజ్ లిస్ట్: రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆండ్రూ సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, సామ్ కరణ్, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీష పతీరణ.
రిటైన్ లిస్ట్: రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, మహేంద్ర సింగ్ ధోనీ, ఉర్విల్ పటేల్, సంజూ శాంసన్(ట్రేడ్ ఇన్), డేవాన్ కాన్వే, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, జేమీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముఖేష్ చౌదరి.
3. సన్‌రైజర్స్ హైదరాబాద్
రిలీజ్ లిస్ట్: అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను
రిటైన్ లిస్ట్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, ఆర్ సమరన్, ఇషాన్ కిషన్, హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కామిందు మెండీస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్స్, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఇషాన్ మలింగా, జీషన్ అన్సారీ.
4. లక్నో సూపర్ జెయింట్స్
రిలీజ్ లిస్ట్: ఆర్యన్ జుయల్, డేవిడ్ మిల్లర్, యువరాజ్ చౌదరీ, రాజ్‌వర్ధన్ హంగార్గేకర్, శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఔట్), ఆకాష్ దీప్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్
రిటైన్ లిస్ట్: అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఎయిడెన్ మార్క్‌రమ్, మాథ్యూ బ్రిట్జ్‌కే, హిమ్మత్ సింగ్, రిషభ్ పంత్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, షెహ్‌బాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మహమ్మద్ షమీ(ట్రేడ్ ఇన్), మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్, ఎమ్ సిద్దార్థ్, దిగ్వేష్ రతి, ప్రిన్స్ యాదవ్, ఆకాష్ సింగ్.
5. ఢిల్లీ క్యాపిటల్స్
రిలీజ్ లిస్ట్: ఫాఫ్ డుప్లెసిస్, జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, డోనావన్ ఫెరైరా(ట్రేడ్ ఔట్), సెదిఖుల్లా అటల్, మానవ్ కుమార్, మోహిత్ శర్మ, దర్శన్ నల్కండే
రిటైన్ లిస్ట్: ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, అషుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మాదవ్ తివారి, త్రిపుర విజయ్, అజయ్ మండల్, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత్ చమీరా
6. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
రిలీజ్ లిస్ట్: స్వస్తిక్ చికరా, మయాంక్ అగర్వాల్, టీమ్ సిఫెర్ట్, లియామ్ లివింగ్ స్టోన్, మనోజ్ భాండగే, లుంగి ఎంగిడి, బ్లెస్సింగ్ ముజర్బానీ, మోహిత్ రతీ
రిటైన్ లిస్ట్:రజత్ పటీదార్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టీమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, జాకోబ్ బెతెల్, జోష్ హాజెల్‌వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిక్ సలామ్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ
7. రాజస్థాన్ రాయల్స్
రిలీజ్ లిస్ట్: కృనాల్ సింగ్ రాథోడ్, నితీష్ రాణా(ట్రేడ్ ఔట్), సంజూ శాంసన్(ట్రేడ్ ఔట్), వానిందు హసరంగా, మహీష్ తీక్షణ, ఫజలక్ ఫరూఖీ, ఆకాశ్ మద్వాల్, ఆశోక్ శర్మ, కుమార్ కార్తీకేయ
రిటైన్ లిస్ట్: యశస్వి జైస్వాల్, షిమ్రాన్ హెట్‌మైర్, వైభవ్ సూర్యవంశీ, శుభమ్ దూబే, లుహన్ డ్రీ ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, రవీంద్ర జడేజా(ట్రేడ్ ఇన్), సామ్ కరణ్(ట్రేడ్ ఇన్), డీ ఫెర్రెరియా(ట్రేడ్ ఇన్), జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ, యుధ్‌వీర్ శర్మ, క్వేన్ మఫకా, నంద్రే బర్గర్.
9. పంజాబ్ కింగ్స్
రిలీజ్ లిస్ట్: జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హర్డీ, గ్లేన్ మ్యాక్స్‌వెల్, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే
రిటైన్ లిస్ట్: శ్రేయస్ అయ్యర్, నెహాల్ వధేరా, ప్రియాన్ష్ ఆర్య, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినీస్, మార్కో జాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సర్యాన్ష్ షెగ్దే, మిచెల్ ఓవెన్, అర్ష్‌దీప్ సింగ్, వైశాఖ్ విజయ్‌కుమార్, యశ్ ఠాకూర్, గ్జేవియర్ బార్ట్‌లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్.
10. ముంబై ఇండియన్స్
రిలీజ్ లిస్ట్: సత్య నారయణ రాజు, రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్(ట్రేడ్ ఔట్), బెవాన్ జేకబ్స్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూర్
రిటైన్ లిస్ట్: హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రాజ్ బవా, రాబిన్ మింజ్, షెర్ఫేన్ రూథర్‌పోర్డ్(ట్రేడ్ ఇన్), శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఇన్), మయాంక్ మార్కండే(ట్రేడ్ ఇన్)

## కీలక ఆటగాళ్లపై చెన్నై వేటు..

ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తమ జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైంది. మినీ వేలానికి ముందు ఏకంగా 10 మంది ఆటగాళ్లను వేలంలోకి వదిలేసింది. వేలానికి ముందే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌ను ట్రేడ్ చేసుకుంది. అతని కోసం రవీంద్ర జడేజా, సామ్ కరణ్‌ను రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చేసింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే కీలక ఆటగాళ్లను కూడా సీఎస్‌కే వదులుకుంది.రచిన్ రవీంద్ర, మతీష పతీరణతో పాటు దీపక్ హుడా, విజయ్ శంకర్, తెలుగు తేజం షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆండ్రీ సిద్దార్థ్‌లను వదిలేసింది. దాంతో సీఎస్‌కే పర్స్ వాల్యూలో రూ. 43.4 కోట్ల భారీ క్యాష్ మిగిలింది. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీని సీఎస్‌కే రిటైన్ చేసుకోవడంతో రిటైర్మెంట్ వార్తలకు తెరపడింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా ధోనీ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. డెవాన్ కాన్వేను వదిలేస్తుందని ప్రచారం జరిగినా.. అది అవాస్తవమని తేలింది. సంజూ శాంసన్ జట్టులోకి వచ్చినా.. రుతురాజ్ గైక్వాడ్ జట్టును నడిపిస్తాడని సీఎస్‌కే ప్రకటించింది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా మినీవేలం జరగనుంది.

## శుభ్‌మన్ గిల్‌కు గాయం!

సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో మైదానం వీడాడు. వాషింగ్టన్ సుందర్(29) ఔటైన వెంటనే నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడు బంతులకే పెవిలియన్ బాట పట్టాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన గిల్.. మూడో బంతిని స్లాగ్ స్వీప్ షాట్‌తో బ్యాక్‌వార్డ్ స్క్వేర్ దిశగా బౌండరీ బాదాడు. అయితే ఈ షాట్ ఆడిన అనంతరం అతను మెడ నొప్పితో బాధపడ్డాడు. ఫిజియోలు వచ్చి మాట్లాడగా.. బ్యాటింగ్ చేయలేనని చెప్పాడు. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. అయితే శుభ్‌మన్ గిల్‌కు నిద్రలో మెడ పట్టేసినట్లు తెలుస్తుంది. అయినా జట్టు కోసం





అతను బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. కానీ తన వల్ల కాకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా బరిలోకి దిగాడు. మెడ నొప్పి కాస్త తగ్గిన తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగే ఛాన్స్ ఉంది. శుభ్‌మన్ గిల్ వెనుదిరగడంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు.తనదైన బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన అతన్ని కార్బిన్ బోష్ తెలవైన బంతితో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో రోజు ఆట లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 45 ఓవర్లలో 4 వికెట్లకు 138 పరుగులు చేసింది. భారత్ ఇంకా 21 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో జడేజా(11 బ్యాటింగ్)తో పాటు ధ్రువ్ జురెల్(5 బ్యాటింగ్) ఉన్నాడు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ లిస్ట్ విడుదల

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా ఈ మినీ ఆక్షన్ జరిగే అవకాశం ఉంది. మినీ వేలానికి ముందు రిటెన్షన్ ప్రక్రియను ప్రారంభించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)..రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు ఫ్రాంచైజీలకు నవంబర్ 15(శనివారం)న సాయంత్ర 5 గంటల వరకు డెడ్‌లైన్ విధించింది. దాంతో అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్



వేదికగా 10 ఫ్రాంచైజీల రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితా శనివారం విడుదలైంది.మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఏకంగా 8 మంది ఆటగాళ్లను రిలీజ్ చేసింది. గత సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను వదిలేసింది. అయితే తమ కోర్ టీమ్‌ను మాత్రం ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకుంది.రిలీజ్ చేసిన ఆటగాళ్ల జాబితాలో సిమర్జిత్ సింగ్ కాస్త మెరుగైన ప్రదర్శనే చేశాడు. కానీ అతన్ని కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేయడం గమనార్హం. ఈ 8 మంది ఆటగాళ్లను వదిలేయడంతో సన్‌రైజర్స్ రూ.25.5 కోట్ల భారీ ధరతో వేలంలోకి వెళ్లనుంది. జట్టుకు భారమైన ఆటగాళ్లనే సన్‌రైజర్స్ హైదరాబాద్ వదులుకున్నట్లు అర్థమవుతుంది. హెన్రీచ్ క్లాసెన్‌ను వదిలేస్తుందని ప్రచారం జరిగినా సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం అతన్ని అంటిపెట్టుకుంది. ఒక్క ప్లేయర్‌ను కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోలేదు. వేలానికి ముందు అయినా ట్రేడ్‌కు ప్రయత్నిస్తుందో లేదో చూడాలి.



## 8 మంది ఆటగాళ్లను వేలంలోకి వదిలేసిన ఆర్‌సీబీ

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌ను ప్రకటించింది. కోర్ టీమ్‌ను కొనసాగించిన ఆర్‌సీబీ.. జట్టుకు భారంగా మారిన 8 మంది ఆటగాళ్లను వేలంలోకి వదిలేసింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. కోహ్లీ క్లోజ్ ఫ్రెండ్ అయిన స్వస్తిక్ చికరాపై వేటు పడింది. ఐపీఎల్ 2025 సీజన్ మొత్తం స్వస్తిక్ చికరా కోహ్లీ చుట్టూనే తిరుగుతూ కనిపించాడు. కోహ్లీని



కాక పడుతున్నాడని అప్పట్లో స్వస్తిక్ చికరాపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు పేలాయి.అతనితో పాటు ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌గా జట్టులోకి వచ్చిన మయాంక్ అగర్వాల్‌ను కూడా ఆర్‌సీబీ వదిలేసింది. అందరూ ఊహించినట్లుగానే బ్యాకప్ వికెట్ కీపర్ టీమ్ సీఫెర్ట్, స్టార్



ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్‌లను కూడా ఆర్‌సీబీ వదిలేసింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన లివింగ్ స్టోన్ తీవ్రంగా నిరాశపర్చాడు.మనోజ్ భాండగే, లుంగి ఎంగిడి, బ్లెస్సింగ్ ముజర్బాని, మోహిత్ రతీలను కూడా ఆర్‌సీబీ వదిలేసింది. ఈ 8 మంది ఆటగాళ్లను వదిలేయడంతో ఆర్‌సీబీ రూ.16.4 కోట్ల పర్స్ మనీతో ఆర్‌సీబీ మినీ వేలంలోకి వెళ్తోంది. కోర్ టీమ్‌ను కొనసాగించిన ఆర్‌సీబీ వారికి అనుగుణంగా బలమైన బ్యాకప్ ప్లేయర్లను కొనుగోలు చేయనుంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా మినీ వేలం జరగనుంది.

## మ్యాచ్ విన్నర్‌పై ముంబై ఇండియన్స్ వేటు..

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా ఈ మెగా ఆక్షన్ జరగనుంది. అధికార ప్రకటన రాకపోయినా ఆ దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కసరత్తులు చేస్తోంది. మినీ వేలానికి ముందు రిటెన్షన్ ప్రక్రియను ప్రారంభించిన బీసీసీఐ..రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు ఫ్రాంచైజీలకు నవంబర్ 15(శనివారం)న సాయంత్ర 5 గంటల వరకు డెడ్‌లైన్ విధించింది. దాంతో అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్ 10 ఫ్రాంచైజీల రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది. ముందుగా అత్యధిక సార్లు టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్‌కు చెందిన రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాను వెల్లడించింది.ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ మొత్తం 9 మంది ఆటగాళ్లను వదిలేసింది. గత సీజన్‌లో తీవ్రంగా



నిరాశపర్చిన ఆటగాళ్లతో పాటు గాయాలతో బాధపడుతున్న ఆటగాళ్లను రిలీజ్ చేసింది. తెలుగు తేజం సత్య నారయణ రాజుతో పాటు రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్, బెవాన్ జేకబ్స్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూర్‌ను వదిలేసింది.ఇందులో విఘ్నేష్ పుత్తూర్‌ను వదిలేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. గత సీజన్‌లో విఘ్నేష్ పుత్తూర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కానీ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. వేలానికి ముందే ముంబై ఇండియన్స్ షెర్ఫేన్ రూథర్ ఫోర్డ్(రూ.2.6 కోట్లు)ను గుజరాత్ టైటాన్స్ నుంచి, శార్దూల్ ఠాకూర్(రూ.2 కోట్ల)ను లక్నో సూపర్ జెయింట్స్ నుంచి ముంబై ట్రేడ్ చేసుకుంది.



# సౌదీ ప్రమాదంలో విద్యానగర్‌లో విషాదం

### ఒకే కుటుంబానికి చెందిన 18మంది మృతి

### కుటుంబీలకు కిషన్ రెడ్డి, పిసిసి చీఫ్‌ల పరామర్శ



**హైదరాబాద్,**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. నజీరుద్దీన్ మృతితో స్థానికులు కన్నీరు పెట్టారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు. మరోవైపు నసీరుద్దీన్ ఇంటి వద్ద రోదనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు నసీరుద్దీన్ బంధువులు పేర్కొన్నారు. మరోవైపు ఇదే ప్రమాదంలో.. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

### అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం

### ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

**ఢాకా,**

ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య్ర పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా

చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు అవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం



చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# కోల్ బెల్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షుడిగా ఓం ప్రకాష్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17:**

కోల్ బెల్ట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లాలోని మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా జూల స్వామి, ప్రధాన కార్యదర్శిగా మంచికట్ల హరిబాబు, జాయింట్ కార్యదర్శిగా భామండ్ల అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆడ్డుచెర్ల రాజేశం, కోశాధికారిగా వడ్డేపల్లి ఉమామహేశ్వర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఓం ప్రకాష్ మాట్లాడుతూ, అసోసియేషన్ ఏరియా అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లారీ యజమానుల సంక్షేమానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కమిటీ నియమ నిబంధనలు పాటిస్తూ, అసోసియేషన్ అభివృద్ధికి ఎల్లప్పుడు పాడు పడతానని తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యుల పదవీకాలం నవంబర్ 17, 2025 నుంచి నవంబర్ 20, 2026 వరకు కొనసాగుతుందని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. అనంతరం నూతన కమిటీకి పాత కమిటీ సభ్యులు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ సభ్యులు, నాయకులు నూతన ఎన్నికైన సభ్యులను శాలువా, పూలమాల తో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవేంకటేశ్వరుని కళ్యాణం

### – కళ్యాణంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ నవంబర్ 17 అక్షరకలం:**

ప్రసిద్ధి పుణ్య క్షేత్ర ఆలయమైన వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ప్రవాస భారతీయులు పైళ్ల మల్లారెడ్డి సాధన సౌజన్యంతో నిర్మితమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 28వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ అర్చకులు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా జరి పించారు. స్వామివారి కళ్యాణంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి కల్యాణం వేదమంత్రోత్సవాల నడుమ స్వామి వారికి ప్రత్యేక అర్చనలచే, కళ్యాణంలో భాగంగా స్వామి అమ్మవార్లను, ఆలయ ప్రాంగణంలోకి, పుర వీధుల గుండా ముత్యాల పల్లకిపై ఊరేగింపు చేయగా భక్తులు స్వామి వారి పల్లకిని తాకుతూ పరవశంతో పరవశిం చారు. ఈ కళ్యాణ





మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్మాణ దాత పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు పైళ్ల అచ్చిరెడ్డి, స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు జిలకర బెల్లం తలపై పెట్టి వేద పండితులు కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కళ్యాణ దృశ్యాన్ని భక్తులు తిలకిస్తూ ఆనందడోలికల్లో తేలియాడుతూ గోవిందనామ స్మరణ చేయడంతో ఆలయ ప్రాంగణంత హరి నామస్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులకు సంజీవ రెడ్డి మనోహరమ్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆలయ అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల కృషి అభినందనీయం

### అభినందించిన హోం స్పెషల్ సెక్రటరీ ఆనంద్

**హైదరాబాద్,**

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి ని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులకు దమ్ముంటే తనను పట్టుకోవాలని కొన్ని రోజుల ముందు ఇమ్మడి రవి సవాల్ చేశాడు. ఆయన కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇమ్మడి రవి అరెస్ట్‌పై తెలంగాణ రాష్ట్ర హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్ స్పందించారు. రవి అరెస్ట్‌పై సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీవీ ఆనంద్ ట్వీట్ పెట్టారు. దమ్ముంటే పట్టుకోండి అన్నోడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారని సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు అభినందనలు తెలిపారు. ఇమ్మడి రవిని పట్టుకోవడానికి జూన్ నుంచి సైబర్ క్రైమ్ టీమ్ రేయింబవళ్లు కష్టపడిందని ప్రశంసించారు. రవిని తప్పా ఈ పైరసీకి సంబంధించిన వాళ్లందరినీ పట్టుకుందని గుర్తుచేశారు. దమ్ముంటే పట్టుకోండని పోలీసులకు సవాలు విసిరి, బెదిరించిన వ్యక్తిని ఇప్పుడు అరెస్టు చేశారని కొనియాడారు. డీసీపీ కవిత, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు సీవీ ఆనంద్.

# సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

### డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి

### డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి

### ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి

**ఖమ్మం,**



డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కోట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.











# నా పేరుతో ఎవరో మెసేజులు పంపుతున్నారు..

## అవన్నీ నమ్మొద్దంటూ అదితి మెసేజ్


నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు.



# త్రిషపై ఫేక్ న్యూస్ హడావుడి

దక్షిణాది చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి త్రిష కృష్ణన్‌కి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికీ కుర్ర హీరోయిన్స్‌కి పోటీ ఇస్తూ వైవిధ్యమైన పాత్రలతో అలరిస్తుంది. అయితే గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తన పెళ్లి, రాజకీయ ప్రవేశం వంటి రూమర్లు సోషల్ మీడియాలో హడావుడి చేయడంతో, త్రిష నేరుగా స్పందిస్తూ ఆ వార్తలను ఖండించారు. త్రిష ఓ స్టార్ హీరోను పెళ్లి చేసుకోబోతోంది", "త్రిష రాజకీయాల్లోకి వస్తోంది" వంటి కథనాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్నేహితులతో దిగిన ఫోటోలను వక్రీకరించి తప్పుదోవ పట్టించే వార్తలు పెరుగుతుండటంతో త్రిష తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.





# వినోదానికి మరో వేదిక

భారతీయ ఓటీటీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్త ప్లాట్‌ఫామ్ 'టీబీడీ'(త్రిబాణధారి). దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న రాయల్ ర్యాప్పీ సంస్థ ప్రారంభించిన ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ని ఇటీవలే దుబాయ్‌లో ఘనంగా లాంచ్ చేశారు. భారతదేశంలో రూట్ లెవల్లో విస్తరించేందుకు టీబీడీ ముందడుగు వేస్తున్నది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఈ ఓటీటీ లోగో లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్, ఎండీ ధరమ్ గుప్తా, సీఈఓ సునీల్ భోజ్వానీలతో పాటు సౌత్ ఇండియా సీఈఓలుగా వ్యవహరిస్తున్న నిర్మాత డి.ఎస్.రావు, దర్శకుడు వి.సముద్ర ఇంకా వి.ఎన్.ఆదిత్య, చంద్రమహేశ్, ఇ.సత్తిబాబు, శివనాగు, డిజిక్వెస్ట్ అధినేత బసిరెడ్డి, సంతోషం సురేశ్, నటుడు దాసన్న తదితర వ్యాపార, చిత్రరంగప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సకుటుంబంగా చూసే కంటెంట్ మాత్రమే టిబీడీ ఓటీటీలో ఉంటుందని, సబ్‌స్క్రిప్షన్ కేవలం పది రూపాయలు మాత్రమేనని, చిన్న నిర్మాతలకు ఇక్కడ పెద్ద పీట వేస్తామని టీబీడీ ఫౌండర్, ఎండీ ధరమ్ గుప్తా తెలిపారు.

# రుగ్మతలను దూరం చేసే సంకల్పం..

డా.భీమగాని సుధాకర్‌గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన సందేశాత్మక చిత్రం 'మాస్టర్ సంకల్ప్'. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. నటుడు శివాజీరాజా ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. దర్శక,నిర్మాత భీమగాని సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ 'పిల్లల్లో మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. పరీక్షలు, కుటుంబ వాతావరణం, మొబైల్ ఫోన్లు ఇవన్నీ పిల్లల మానసిక రుగ్మతలకు కారణాలు. వీటిని దూరం చేయాలంటే మన పూర్వీకులు చెప్పిన యోగ, ధ్యానం చక్కని మార్గాలు. వాటిపై తల్లిదండ్రులకు అవగాహన శూన్యం. అందుకే అందరికీ వాటిపై అవగాహన పెంచే చక్కని కథాంశంతో ఈ సినిమా చేశాం. ఇందులో అద్భుతమైన వినోదం కూడా ఉంటుంది. త్వరలోనే సినిమాను విడుదల చేస్తాం.' అని తెలిపారు. ఇంకా శ్రీ మిత్ర చౌది, పెంచల్ రెడ్డి కూడా మాట్లాడారు.





# యువతరానికి నచ్చే కంటెంట్‌తో..

ఏగన్, 'కోర్ట్'ఫేం శ్రీదేవి, ఫెమినా జార్జ్ ప్రధానపాత్రధారులుగా ఓ చిత్రం రూపొందుతున్నది. ఇంకా పేరు నిర్ధారించని ఈ చిత్రానికి యువరాజ్ చిన్నసామి దర్శకుడు. విజన్ సినిమా హౌస్ పతాకంపై డా.డి.అరుళనందు, మాథ్యూయో అరుళనందు ఈ చితాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆదివారం వెలువడింది. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందించాలనే ఉద్దేశంతో తాము ముందుకెళు న్నామని, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను నిర్మిస్తామని, తెలుగు, తమిళ భాషల్లో ద్విభాషా చిత్రంగా ఈ సినిమా రూపొందుతున్నదని నిర్మాతలు తెలిపారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. బేబీ, కోర్ట్ చిత్రాల సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ ఈ సినిమాకు సంగీతాన్నందిస్తున్నారు.

# మా రాముడు అందరివాడు

శ్రీరామ్, స్వాతి జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'మా రాముడు అందరివాడు'. యద్దనపూడి మైకిల్ దర్శకుడు. అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ఆడియో లాంచ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. సీనియర్ నటుడు బాబూమోహన్ ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. అందరూ మెచ్చుకునే సినిమా అవుతుందని దర్శకుడు మైకిల్ నమ్మకంగా చెప్పారు. పనిచేసినవారందరికీ మంచి పేరు తెచ్చే సినిమా ఇదని, దర్శకుడు మైకిల్ ప్రాణం పెట్టి తీశారని నిర్మాత తెలిపారు. ఇంకా హీరోహీరోయిన్లు శ్రీరామ్, స్వాతి, గద్దర్ నరసన్న, సమ్మెట గాంధీ, నాగమహేశ్, గౌతంరాజు కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: వినోద్, సంగీతం: మనీష్‌కుమార్.



# ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయించాలి.



చెన్నూరు నవంబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-

చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ కొరకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ తహశీల్దార్ వనజ రెడ్డి కి సోమవారం వినతి పత్రం అందజేశారు. పౌనూర్ లో దాదాపు 500 కు పైగా ఎస్సీ కమ్యూనిటీ కి చెందిన వాళ్ళు నివసిస్తున్నారు. వారికి కమ్యూనిటీ హాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పౌనూర్ గ్రామస్తుల కొరకు కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని వినతి పత్రంలో కోరారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ విజయం మాకు ఆదర్శం

### - దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసిన మందమర్రి యువత



మందమర్రి నవంబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-

ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాష్ట్రవ్యాప్తంగా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. పదవిలో లేకున్నా దాదాపు పదేళ్లుగా వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక%-% విద్యా సహాయం అందిస్తూ ప్రజలతో మమేకమై సేవలు చేయడం యువతను ప్రత్యేకంగా ఆకట్టుకుందని, ఆయన సేవా భావాన్ని ముందుంచుకున్న మందమర్రి యువత ఆయన పుట్టినరోజును సోమవారం సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లోని మనోవికాస్ పాఠశాలలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. నవీన్ యాదవ్ ప్రజలతో కలిసిపోతూ చేసే సేవలు మాకు దిశానిర్దేశం, అలాంటి నాయకుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరపడం మా అదృష్టమని, మా ప్రాంతంలో ఇలాంటి సేవలను కొనసాగిస్తాంమని, గుంట శ్రీశైలం తెలిపారు. వరుస పరాజయాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ప్రజల్లోనే పనిచేస్తూ, చివరికి విశ్వసనీయతతో భారీ మెజారిటీ సాధించిన నవీన్ యాదవ్ నిజమైన కష్టపడి ఎదిగిన నాయకుడని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన మంత్రి వివేక్ వెంకటస్వామి పాత్రను గుర్తుచేసారు. నవీన్ యాదవ్ ఆయురారోగ్యాలతో ముందుకు సాగి తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని యువత ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, ఆకారం రమేష్, అంకం రాజ్‌కుమార్, కత్తి రమేష్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్ ప్రయాణంపై మందమర్రి పోలీసుల కఠిన చర్యలు

### - 25 ద్విచక్ర వాహనాలు సీజ్

### - మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 17 అక్షర కలం ప్రతినిధి:-



మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతకు భంగం కలిగించే వాహనదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా, గత నాలుగు రోజులుగా బురద గూడెం, అందుగులపేట జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో, నిబంధనలను ఉల్లంఘించిన 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న వాహనాలపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం సోమవారం మంచిర్యాల ఆర్టీవో (ప్రాంతీయ రవాణా అధికారి) కార్యాలయానికి నివేదించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... తమతో పాటు ఇతరుల భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలిని స్పష్టం చేశారు.

# కాటన్ జిన్నింగ్ మిల్లులు,నిరవధిక బంధు,

(అక్షర కలం,నారాయణపేట జిల్లా నవంబర్ 17,)



రాష్ట్ర వ్యాప్తంగా కాటన్ జిన్నింగ్ మిల్లులు వారు తేది :17, నవంబర్ నుండి చేస్తున్న నిరవధిక బంధు కారణంగా రేపు అనగా 18 మంగళవారం నా డు కూడా యధావిధిగా బంధు ప్రకటిస్తు తెలుపుతున్నారు. కావున చర్చలు ముగిసేవరకు రైతులు ఎవ్వరు కూడా సి సి ఐ జిన్నింగ్ మిల్స్ కు పత్తి తీసుకురాకూడదని తెలుపనైనది. ఈ విషయాన్ని గమనించి అందరూ రైతుసోదరులు సహకరించగలని కోరడమైనది.



# విద్యార్థులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి: షి టీమ్ పోలీసులు

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు

(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,17.)



ధన్వాడ మండలంలోని గున్ముకుల %గ్రాఆ% పాఠశాలలోలి విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెనప్ప లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళు గా, సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు.గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై-ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్... ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.

**విద్యార్థులు . గుర్తించుకోవాల్సిన విషయాలు:**

నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే లినారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు, జ్యోతి, కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల రాస్తారోకో.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతకు అడుగడుగున అవస్థలే....

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి -





( అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17,)

పత్తి కొనుగోలు చేయాలని రైతులకు మద్దతుగా జాతీయ రహదారిపై రాస్తారోకో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పత్తి పంటను ప్రభుత్వం కొనలేక రైతన్నలు ఇబ్బందులు పాలు చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతన్నలకు అన్ని కష్టాలే మిగిలాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం వడ్వాట్ రోడ్ లో ఉన్నటువంటి పత్తి మిల్లులో రైతుల వద్ద పత్తి కొనుగోలు నిలిపివేయడంతో, ఆగ్రహించిన రైతన్నలు పత్తిని వెంటనే కొనుగోలు చేయాలని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమానికి దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని రైతుల పక్షాన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొరవీలు పెడుతూ ఉందని, రైతన్నలు పొలంలో పండించిన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నారు తప్ప, ఇతర పంటను తీసుకురావడం లేదని అన్నారు.

## గ్రంథాలయంలో మెడిటేషన్

అక్షరకలం నల్గొండ టౌన్

58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం జ్యోతి ప్రజ్వలనం చేసి మెడిటేషన్ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కవి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఊగుతున్న ఉయ్యాల బాలల గేయ సంపుటి పుస్తకావిష్కరణ చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కవి, రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ బాలగేయాలు విద్యార్థులు ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపినారు. అంబటి వెంకన్న తన గేయాలతో గ్రంథాలయ పాటకులను ఆసక్తిగా, భాషా పట్ల ప్రేమ కలిగి విధంగా ఈ విద్యార్థులకు ఎంతగానో దోదపడతాయని అన్నారు. కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బాల గేయాలు పిల్లలకు హృదయానుభూతిని అద్దం పట్టేలా విధంగా ఉన్నాయని కొనియాడారు.



అనంతరం కవులందరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ ఉద్యోగుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నల్గొండ జిల్లా గ్రంథాల సంస్థ ఉద్యోగుల శ్రవణ్ కుమార్, కుసుమ శ్రీ, శ్రీనివాస్, యుగేందర్,రాజేష్, మల్లేష్, శారద, యామిని, మరియు గ్రంథాలయ పాటకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాలలో సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం... నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి





అక్షర కలం నాగార్జునసాగర్ః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం నాగార్జునసాగర్ జలాశయంలో 27 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో ముందుగా సోమవారం 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశారు,ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లా మత్స్యశాఖ అధికారి ఎమ్మెల్యే జీవిత పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు,స్థానిక మత్స్యకారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మత్స్యశాఖ అధికారులు మరియు మత్స్యకారులతో కలిసి,గంగమ్మ వడిలో పసుపు కుంకుమ పువ్వులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, కృష్ణా నదిలో చేప పిల్లలను విడుదల చేశారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు మత్స్యకారుల అభివృద్ధికి తాను ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు,చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వారిఅభివృద్ధికి అండ తోడ్పడుతాయని ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందుబాటులో ఉండాలని, చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న , ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు,మొత్తం చేప పిల్లలు27,లక్షలు.. అందులో రోహు13 లక్షల 50 వేలు , కట్ల 10 లక్షల80 వేలు,మిరగల రెండు లక్షల 70 వేలు,విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి ప్రభుత్వానికి,మత్స్యశాఖ అధికారులకు,సంఘ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుకూరి రాంబాబు,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు,ఓబిసి నాయకులు జంగన్న,జిల్లా మత్స్యశాఖ సూపర్డెంట్ శ్రీను,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ,కిషోర్,రఘురామ్,మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు,ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్,మాజీ అధ్యక్షులు కోడా అప్పారావు,కమిటీ నెంబర్ లు,సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఫ్రెండ్స్ యూత్



చిట్యాల ( నవంబర్ 17 ) అక్షర కలం,

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన తాటి నరేష్ 2012సం.లో మరణించాడు అతని కుటుంబానికి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 3లక్షల 50వేల రూపాయలను నరేష్ బార్య సరిత,కూతురు మహాలక్ష్మి లకు అందించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ సురిగి లింగస్వామి మాట్లాడుతూ నరేష్ కుటుంబానికి అండగా ఉంటామని మా తోటి సభ్యుడు మా మధ్యలో లేకపోవడం బాధాకరమని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తాటి సురేష్,, పంతంగి గణేష్,మన్నె లింగస్వామి, మాజీ వార్డు మెంబర్ సురిగి లింగస్వామి, సురిగి మహేష్, బండ మహేష్, మునుకుట్ల శ్రీను,సురిగి జంగయ్య, సురిగి అశోక్, సురిగి లింగస్వామి, గోపగోని లింగస్వామి, ఎల్లంకి నరేష్ పాలెం జంగయ్య, దోనూరి సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# వాహనాల బ్యాటరీలు చోరీ

చిట్యాల: ( నవంబర్ 17) అక్షర కలం

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని బోయగుబ్బ , చిన్న కాపర్తి గ్రామాల్లో ఐదు వాహనాల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బ్యాటరీలు చోరీ చేసిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బోయగుబ్బ గ్రామానికి చెందిన మామిడి ప్రభాకర్, నల్ల రాఘవరెడ్డి, చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దెందే ప్రశాంత్, చీర చిన్న నరసింహ, దంతూరి అంజయ్య లకు సంబంధించిన ట్రాక్టర్లను ఇంటి ముందు ఉంచి0 ఇంట్లో నిద్రపోయారు. ఉదయం లేచి చూసేసరికి వాహనాలకు చెందిన బ్యాటరీలు కనిపించకుండా పోయాయి. వెంటనే బాధితులు తమ వాహనాలకు చెందిన బ్యాటరీలు చోరీకి గురైనట్లు తెలుసుకొని గ్రామంలో గాలించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. మెకానిక్ పని తెలిసిన వారే తమ బ్యాటరీలు తీసుకువెళ్లినట్లు తెలుస్తుందని బాధితులు చెబుతున్నారు. ఒక్కో బ్యాటరీ విలువ సుమారు 10,000 రూపాయల వరకు ఉంటుందని చెబుతున్నారు. బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు సమాచారం..

# మెదక్ లో ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మరొక గొప్ప మైలురాయి...

## – మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు....





మెదక్, నవంబర్ 17, (అక్షరకలం):-

మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకి శంకుస్థాపన భూమి సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణభూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన జరిపారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ: "ప్రభుత్వ ప్రాధినిధ్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారూ . ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వ%శీ% ముందడుగు వేస్తుందన్నారు. నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డి సి హెచ్ ఎస్ శివ దయాల్, ఎంసీఏ హెచ్ ఓ డి రాజశ్రీ, వివిధ,ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలి

## డి డి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కుమార్



అక్షర కలం /భద్రాచలం



గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి అలాగే ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభ్యాసన ప్రక్రియలు పరిశీలించి పర్యవేక్షణ చేయడానికి శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఐదు రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికిముఖ్యఅతిథిగాపాల్గొని శిక్షణ కార్యక్రమమును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్యనిర్మాణశిక్షణఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఉపాధ్యాయులకుసులభంగా పాఠ్యపుస్తకాలు బోధించడానికి ఉపయోగపడ ుతుందని, దీనిని ఉపాధ్యాయులందరూ చక్కగా ఉపయోగించుకొనిపాఠ్య పుస్తకాలను విద్యార్థులకుసులభతరంగాఅర్థమయ్యే లాబోధి ,ంచడానికి దోహదపడుతుందని, విద్యార్థులకువిద్యతోపాటు సామాజికస్పృహమరియుసర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన అన్నారు. హెచ్ఎంలు పరిపాలన విభాగంలో మెలకువలు నాయకత్వ లక్షణాల పెంపుదలకు తరగతి గదిలో అభ్యాసన ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు,భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం నూట ఎనభై మంది ఉపాధ్యాయులు,పన్నెండుమంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, ఏసీఎంఓ రమేష్, ఎస్ సి ఆర్ పిలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు...

## – పైతర మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి....

కొల్చారం, నవంబర్17 (అక్షర కలం):-



కొల్చారం మండలం పైతర గ్రామ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి నాపై వచ్చిన పుకార్లు నమ్మవద్దు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ లోకి మారినట్టు వచ్చిన కొన్ని పుకార్లు సరికావని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పైతర మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఫ్రీ బస్ ఫ్రీ కరెంట్ వల్ల ఎంతోమంది పేద ప్రజలు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు నర్సాపూర్ కాంసెన్సీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏవైనా ప్రజలకు ఇబ్బందులు ఉంటే సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ నర్సాపూర్ కాంసెన్సీ ప్రజల మేలుకోరే ఆవుల రాజిరెడ్డి కి ఎప్పుడు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ మండలంలో బలపరిచే కార్యక్రమంలో ఎప్పుడు ముందుంటానని మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం ..

## డా. ఎండీ. మునీర్ డాక్టర్



మిర్యాలగూడ నవంబర్ 16 అక్షర కలం

సమాజంలో ఉన్న అనేక సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేది ఒక పత్రిక రంగమేనని ఎంతో కష్టపడి రాత్రి అనకా పగలనకా వార్తలను సేకరించి అనేక సమస్యలను వెలికితీస్తూ అహర్నిశలు కష్టించి సమాజాభివృద్ధి కోసం విలేకరులు పాటుపడతారని విలేకరులను గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్లుగా భావించాలని జన యేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అన్నారు. ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని విలేకరులను ఘనంగా సన్మానించారు. భారతదేశంలో 1956 లో ప్రెస్ కమిషన్ సూచన మేరకు భారత ప్రభుత్వం 1966 నవంబర్ 16న పత్రికా దినోత్సవం గా ప్రకటించిందని పత్రికా రంగంలో పనిచేస్తున్న విలేకరులను ప్రభుత్వాలు అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.

# అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షర కలం/భద్రాచలం



చర్ల మండలం, కలివేరు గ్రామంలో మరియు చర్ల కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముందుగా శ్రీ రామ లింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .అనంతరం ప్రజలకు అన్నప్రసాదం వడ్డించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతోసన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# రైతుల అకౌంట్ లో 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సూర్యాపేట

సోమవారం పిల్లలమర్రి పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో గాంధీనగర్, యర్కారం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలెంల-1 కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తేమ శాతంను తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో సీరియల్ రిజిస్టర్ ను తనిఖీ చేసి తేమ శాతం 17 వచ్చిన ధాన్యం సీరియల్ ప్రకారం ధాన్యం కాంటా వేసి మిల్లులకు తరలించాలని వెంటనే ట్రక్ షీట్, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు డబ్బులు జమ చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. సరైన తేమ శాతం వచ్చినా ధాన్యం కాంటా విషయం లో జాప్యం చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు ధాన్యమును సరైన తేమ శాతం వచ్చేంతవరకు ఆరబెట్టాలని అలాగే ధాన్యములో మట్టి, తాలు, దుమ్ము, గడ్డి లేకుండా శుభ్రం చేసి నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ



సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఇప్పటి వరకు గాంధీనగర్ లో 28 లారీలు, బాలెంల లో 34 లారీలు, యర్కారం లో 6 లారీలు ధాన్యంను మిల్లలకు తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించగా ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ కృష్ణయ్య,ఏ ఓ సందీప్,ఏ ఈ ఓ లు, ఏ పి యం,పి ఏ సి ఎస్ కార్యదర్శిలు నాగరాజు, వెంకటరెడ్డి, , నిర్వాహకులు వెంకటమ్మ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17:

వివిధ సమస్యలపై అర్జిదారులు ప్రజావాణి కార్యక్రమంలో అందిస్తున్న దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన గుందోజు రాజేందర్ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన నాగవత్ కమల తాను



సమ్మర్ క్యాంప్ లో పాఠశాల తరగతులు చెప్పానని, వేతనం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని శివాజీ బాండ్ రోడ్ కాలనీ వాసులు దరఖాస్తులో తమ వార్డులో త్రాగునీటి సరఫరా సమయాన్ని ఉదయం 3.45 గంటల నుండి ఉదయం 6 గంటలకు మార్చవలసిందిగా కోరారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన జంశెట్టి బొందయ్య తన ఇంటికి గృహ జ్యోతి పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కాసిపేటకు చెందిన దుర్గం చంద్రయ్య సింగరేణి సంస్థ కొరకు తీసుకున్న తన భూమికి సంబంధించి ఆలస్యమైన పరిహారంపై వడ్డీ చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన ఇష్రత్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబర్ తన తాతల నుండి వచ్చిన భూమిని అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కౌమార దశ పిల్లల ప్రవర్తన మార్పు పై ప్రత్యేక కౌన్సిలింగ్ పై నెలరోజుల స్పెషల్ డ్రైవ్....

మెదక్, నవంబర్ 17(అక్షర కలం):-

రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు ( 14 నవంబర్ నుంచి...14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యం పై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం , వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలో నే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశం గా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల డబ్బులు కోటి.50 లక్షలు స్వాహా

కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

ఫిర్యాదు చేసిన మహిళా సంఘాల లీడర్లు



**అక్షరకలం నల్గొండ టౌన్**

నల్గొండ జిల్లా కేంద్రంలోని కేశరాజు పల్లి కి చెందిన లింగంపల్లి వాహిని12 సమ భావన సంఘాలకు బుక్ కీపర్ (ఆర్పి) గత పది సంవత్సరాలు గా పనిచేస్తూ, మహేష్, కృష్ణ ఐసిఐసి బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి రూ.1.50 కోట్లు స్వాహా చేశారని సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు 12 మహిళ సంఘాల మహిళలు ధర్నా చేపట్టారు. అనంతరం ఇరువురుపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వాక్రా రుణాల పేరుతో మా ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాల డాక్యుమెంట్స్ తన వద్ద ఉంచుకొని మా సంతకాలు ఫోర్జరీ చేసి, రూ.1 కోటి 50 లక్షలు స్వాహా చేశారని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, మా డబ్బులు రికవరీ చేసి మా ఖాతాలో జమ చేయాలనివారు డిమాండ్ చేశారు. ఈనెల14న ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ తో సంప్రదించి అడగడంతో, ఫీల్డ్ అసిస్టెంట్స్ మహేష్, కృష్ణ జాబుకు రీజన్ చేసి వెళ్లిపోయారని, మేనేజర్ చెప్పాడని, త్వరలో మరిన్ని విషయాలు తెలియపరుస్తామని మేనేజర్ పేర్కొనడం అనుమానాస్పదంగా ఉందని వారి ఆరోపించారు. మేమంతా కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తూ మా కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఎటువంటి ఆస్తులు లేవని కష్టపడి నెలనెలా పొదుపు చేశామని, మా డబ్బులు మాకు ఇప్పించాలని అధికారులను కోరారు. బుక్ కీపర్ పై, బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్స్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలు సావిత్రమ్మ, ఎల్లమ్మ, అందాలు,కోటమ్మ, సరోజ, సోమమ్మ,పాపమ్మ, ఎస్ కే. రహేన, మంగమ్మ,సంధ్యారాణి, ధనమ్మ,సత్తెమ్మ, కలమ్మ, సౌందర్య, స్వప్న, నాగమణి, మమత, సైదమ్మ, అమరావతి, శ్రీదేవి, హారిఫా, సరిత, శిరీష, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు....



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,17.)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట .బి. సాయి మనోజ్ ఆధ్వర్యంలో సోమవారం అంబెడ్కర్ భవన్ లో మైంటెనెన్సు మరియు వెల్ఫేర్ అఫ్ప్యా పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ పైన విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సు లో ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి. సాయి మనోజ్ మాట్లాడుతూ



వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ తమ హక్కులను తెలుసుకోవాలని మరియు అవసరమైనప్పుడు సహాయం తీసుకోవడం, పెద్దలు ఇంట్లో ఉన్న చిన్నవాళ్లకి గౌరవంగా ఎలా జీవించాలో తెలియచేయలీ అన్నారు కుటుంబ బాధ్యత, గౌరవం మరియు సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉన్నాయి అని అన్నారు. మరియు వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆసుపత్రి సౌకర్యాలు మరియు వృద్ధాప్య సంరక్షణతో వైద్య సహాయం అందించాలి. తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ %ళీ1రి% ద్వారా ప్రారంభించబడిన ఒక చట్టం, ఇది తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమం కోసం మరింత ప్రభావవంతమైన ఏర్పాటును అందిస్తుంది. ఓల్డే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు మరియు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ మరియు శరణప్ప (డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సంగం సెక్రటరీ) డి.నర్సిములు (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ అఫ్ విమెన్ కోఆర్డినేటర్) బి. కృష్ణయ్య గౌడ్ (ఏ.స్.ఐ) మరియు పి.ఎల్.విస్ పాలుగోన్నారు .

## గ్రామ ప్రజలు సోదరా భావంతో మెలగాలి: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్.

**(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 17.)**

నారాయణపేట జిల్లాలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గ్రామలలో శాంతి%-%భద్రతల పరిస్థితులను సమీక్షించడం, రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల నివారణ లక్ష్యంగా మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ ఈ రోజు కొత్తపల్లి సందర్శించారు. గ్రామంలో ప్రజలతో ఇంటరాక్ట్ అవుతూ వారి స్థితిగతులు, స్థానిక సమస్యలు, భద్రతా అంశాలు తెలుసుకున్నారు.



రాబోయే పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలు, అక్రమాలు, బెదిరింపులు, చర్యలు గమనించిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలిసి సోదరా భావంతో మెలగాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎవరికైనా ఒత్తిడి, బెదిరింపులు, ప్రలోభాలు ఎదురైతే వెంటనే పోలీస్ శాఖను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. గ్రామంలో సామరస్య వాతావరణం, పరస్పర గౌరవం, చట్టపరమైన అవగాహనపై సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు సమస్యలుంటే పై అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి దందా..

ఏసీబీ దాడుల్లో వెలుగులోకి

డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లోనే పనులు

ఒక్కరోజు తనిఖీలతోనే రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది బెంబేలు..

**అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమార్కులు ఏకంగా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను సృష్టించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని ఏసీబీ దాడుల్లో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కేవలం కొన్ని గంటల పాటు జరిగిన తనిఖీల్లోనే అధికారుల అక్రమ సంపాదన చూసి ఏసీబీ అధికారులు సైతం విస్తుపోయినట్టు తెలుస్తున్నది. కొన్ని కీలక ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని సిబ్బంది స్థానిక రాజకీయ నాయకులు, దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రోజుకు కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అక్రమంగా




ఆర్జిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ నిర్ధారణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ ఫీజు కంటే అదనంగా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తోందని తేల్చారు. ఈ దందా అంతా కూడా కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే అత్యంత పకడ్బందీగా సాగుతోందని తెలుస్తున్నది. ఆఫీసు బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే ప్రతి లావాదేవీని, రేటును శాసిస్తున్న పరిస్థితి నెలకొందని చెప్తున్నారు. లంచం డబ్బులు ఎక్కడా రికార్డుల్లో కనిపించకుండా, కేవలం కోడ్ భాషలో వ్యవహారాలు నడుపుతూ, లంచం మొత్తం సేకరించిన తర్వాతే పత్రాలు ముందుకు కదిలేలా వారు తమదైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో ఆఫీస్ సిబ్బంది, రిజిస్ట్రేషన్తో సంబంధం ఉన్న వ్యక్తులు కాకుండా ఇతరులను రిజిస్ట్రార్ ఆఫీసుల్లోకి రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

## ఏరియాను బట్టి మారుతున్న



## లంచాల రేటు..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ లంచాల రేటు కూడా మారుతోందని తెలుస్తోంది. నగరాలు, శివారు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్లలో దోపిడీ మరింత అధికంగా ఉందని చెప్తున్నారు. కొన్నిచోట్ల ఎలాంటి లిటిగేషన్ లేని సాధారణ రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లంచంగా తీసుకుంటున్నారని.. మరికొన్నిచోట్ల ఈ మొత్తం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కూడా చేరిందని పేర్కొంటున్నారు. అంటే, ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన జీవితంలో అతి ముఖ్యమైన ఆస్తిని రిజిస్టర్ చేసుకోవాలంటే, చట్టబద్ధమైన ఫీజుతో పాటు అదనంగా వేల రూపాయలు అక్రమార్కులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏదైనా భూమికి చిన్నపాటి లిటిగేషన్ (వివాదం) ఉన్నా, లేదా నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమైన పనులు చేయించుకోవాలన్నా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని.. అలాంటి కేసుల్లో లంచం మొత్తం వేలల్లో కాకుండా ఏకంగా లక్షల రూపాయల్లో ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. అధిక మొత్తంలో లంచం తీసుకుని చట్టాన్ని, నిబంధనలను సైతం పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ అండదండలు ఉన్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు ఈ లంచాల దందాను నడిపిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని అధికారులు, సిబ్బందికి పంచుతున్నట్లు తెలుస్తోంది.

## అంతా బయట వ్యక్తులు.. డాక్యుమెంట్ రైటర్లతోనే

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత కార్యకలాపాలు నిర్వహించడం కంటే, ఈ డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ దళారుల మాటే శిరోధార్యంగా పనిచేయడం ఏసీబీ దాడుల్లో గుర్తించింది. రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేయడం నుంచి, ఆ పత్రాలను సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం వరకు ప్రతి దశలోనూ ఈ ప్రైవేట్ వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక డాక్యుమెంట్ రైటర్ ఏకంగా తన రోజువారీ సంపాదన లక్షల్లో ఉందని, ఇందులో అధికారులకు ఇచ్చే వాటాయే అధికమని స్వయంగా ఒప్పుకున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఇది కేవలం ఒక కార్యాలయం పరిస్థితి మాత్రమే కాదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల శాఖలో ఇదే తరహా వ్యవస్థ పాతుకుపోయిందని తాజా దాడుల ద్వారా స్పష్టమైంది. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో, సబ్ రిజిస్ట్రార్ ఇండ్లలో ఏసీబీ దాడులు, తనిఖీలు ఇలాగే కొనసాగితే విధులకు హాజరుకాకుండా మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది ఏకంగా ప్రభుత్వానికే హెచ్చరికలు చేస్తుండటం గమనించదగ్గ విషయం.

## అన్నీ సక్రమంగా ఉన్నా ఇచ్చుకోవాల్సిందే..

చట్టబద్ధంగా, ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా.. లంచం ఇవ్వనిదే అడుగు ముందుకు పడని పరిస్థితి రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నెలకొందని చెప్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా, భూమికి ఎలాంటి లిటిగేషన్ లేకపోయినా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందుగానే లంచం రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారు దీని గురించి డాక్యుమెంట్ రైటర్లను అడిగితే, “అన్నీ సరిగ్గా ఉన్నాయి కదా? అని అనుకోవడానికి లేదు. అన్ని పత్రాలు ఉన్నా, ప్రతి రిజిస్ట్రేషన్‌కు కొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే” అనే సమాధానం వస్తోందని అంటున్నారు. ఈ ‘కప్పం’ కట్టకపోతే ఫైలు ముందుకు కదలదని, చిన్న చిన్న అభ్యంతరాలు పెట్టి రిజిస్ట్రేషన్‌ను రోజుల తరబడి నిలిపివేసే ప్రమాదం ఉందని వారు ముందే హెచ్చరిస్తున్నారని.. పద్ధతి ప్రకారం అంతా ముందే చెప్పి, లంచాన్ని వసూలు చేసి, ఆ తర్వాతే పని మొదలుపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

పల్లె దావకాన డ్యూటీలు రద్దు చేయాలి

లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ఆశా ధర్నాలో జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు మూడు సంవత్సరాల లేప్రసి సర్వే బిల్లులు, అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలని, సబ్ సెంటర్ డ్యూటీలు రద్దు చేయాలని పనిభారాన్ని తగ్గించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు భారీ ధర్నా జిల్లా అధ్యక్షురాలు డి. మహేశ్వరి అధ్యక్షతన జరిగింది. అనంతరం డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. స్పష్టమైన హామీతో ధర్నా విరమించారు. అంతకుముందు జరిగిన ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీములో భాగంగా నల్గొండ జిల్లాలో 39 పట్టణ, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు జిల్లా కేంద్ర హాస్పిటల్, ఏరియా హాస్పిటల్ కు అనుబంధంగా 1460 మంది ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. అతి తక్కువ వేతనాలు ఇస్తున్న భవిష్యత్తు మీద ఆశతో అనేక ఇబ్బందులను కష్ట నష్టాల కోర్చి తమ వీధులను ఎంతో అంకితభావంతో నిర్వహిస్తున్నారు. ఆశా డ్యూటీలకే పరిమితం కాకుండా ప్రభుత్వం నిర్వహించే అనేక రకాల పథకాలను ప్రజల దగ్గరికి చేర్చే పనిలో కూడా ఉన్నారు. అనేక ప్రభుత్వ సర్వేలు కూడా చేస్తున్నారు. ఇంత కష్టపడి పని చేస్తున్న చేసిన పనికి ఇవ్వవలసిన డబ్బులు రావడం లేదు. లెప్రసీ సర్వే బిల్లులు 2022, 2023, 2024 సంవత్సరాల గాను సంవత్సరానికి రూ. 1050 చొప్పున ఒక ఆశా కార్యకర్తకు 3150 రూపాయలు రావాలని అన్ని జిల్లాల్లో ఈ డబ్బులు ఎప్పుడో వచ్చిన మన నల్లగొండ జిల్లాలో మాత్రం ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్స్ లో పనిచేసిన ఆశలకు కూడా ఎక్కువమందికి డబ్బులు రాలేదు. ఎన్నిసార్లు అడిగినా రకరకాల కారణాలతో దాటవేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం మాట్లాడుతూ జిల్లాలో పల్లె దావకాన పేరుతో ఏర్పాటైన సెంటర్లలో డ్యూటీ ల పేరుతో ఆశలను వేధిస్తున్నారు. పల్లె దావకానలు ఊడ్చడం నీళ్లు పెట్టడం డాక్టరు ఏఎన్ఎం వచ్చేవరకు తాళం తీసి అక్కడే ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పని చేయించడం న్యాయమా అని ప్రశ్నించారు. బిఎల్ ఓ లుగా డ్యూటీలు తమకు సంబంధం లేకుండా వేస్తూ బెదిరించి ఆశలతో చేయిస్తున్నారని అన్నారు. బి ఎల్ ఓ డ్యూటీ లను వెంటనే ఆపాలని కోరారు. జిల్లా కార్యదర్శి టీ. వెంకటమ్మ మాట్లాడుతూ ఆశాలకు జాబ్ చార్ట్ లేకపోవడంతో వారికి సంబంధంలేని పనులు కూడా చేయిస్తూ వేధిస్తున్నారు. వినకపోతే బెదిరింపులకు దిగడం జరుగుతుంది. ఏ ఎన్ సి టార్గెట్స్ పెట్టి ఇబ్బందుల గురిచేస్తున్నారు. సహజ సిద్ధమైన గర్భధారణను టార్గెట్లు పెట్టడంతో కేసులు దొరకక టార్గెట్లు పూర్తి కాలేదని ఆశాలు మనోవేదన గురవుతున్నారు. జిల్లా కేంద్రం, ఏరియా ఆసుపత్రిలో ఆశాలకు వెయిటింగ్ రూమ్స్ ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. టీబి స్పూటం డబ్బాలు ఆశాలతో ముగించే పద్ధతిని వెంటనే ఆపాలని, నట్టల టాబ్లెట్లు పంచినందుకు ఇవ్వవలసిన పారితోషకాలు గాని టీ బి జబ్బు నయమైన కేసులకు ఇవ్వవలసిన పారితోషకాలు కూడా ఇవ్వడం లేదు. ఆశాలకు తీవ్రమైన పని భారంతో అనారోగ్యాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, అవుట రవీందర్, అద్దంకి నరసింహ ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి ఎదుళ్ళ సునీత, జిల్లా నాయకులు ఆర్ కవిత, సైదమ్మ, స్వర్ణ, శైలు, ధనమ్మ, సుజాత, పద్మ, జానకి, మంజుల, జయమ్మ, సునీత, ఎండి. అఫీజా, పార్వతమ్మ, సిహెచ్. రోజా, వసంత, నవనీత, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు ప్రకటన

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



సౌదీ అరేబియాలో చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు మృత్యువుకు లోనవ్వడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.హజ్ యాత్రలో భాగంగా మక్కా నుండి మదీనా వెళుతున్న బస్సు ప్రమాదానికి గురై 40 మందికి పైగా అకాల మృతి చెందడం,అందులో 16 మంది యాత్రీకులు తెలంగాణ వాసులు కావడం తీవ్ర బాధాకరమని తన సంతాప సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.మృతుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, గాయపడినవారికి మెరుగైన చికిత్స అందేలా సౌదీ ప్రభుత్వంతో సమన్వయ చర్యలు చేపట్టవలసిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సలహానిచ్చారు.మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు,వారి కుటుంబసభ్యులు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ముదిరెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 17.)

కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ( గృహ ప్రవేశం చేశారు.) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం ఆరు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు. గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతున్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని,నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్, తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని, వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయని, ఏ.ఈ. ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తమన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల పథకం





నిరంతర ప్రక్రియ అని, ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని, వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర సాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని, నిజానికి 5 లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని, 5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ఎవరెవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఏది ఏమైనా, ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, హౌసింగ్ పీడీ శంకర్, గుండుమల్ తహసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామానికి చెందిన భవాని, మరియమ్మ, మమత, రామకళ, శైలజ, మల్లీశ్వరి, లక్ష్మి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ, పీడీ హౌసింగ్ అధికారులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మంలోని అబ్దుల్ కలాం ఆజాద్ స్వయం సహాయక సంఘం తరపున నిర్వహిస్తున్న షాప్ రెంట్ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మెడికల్ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ముదిగొండ మండలంలో వల్లభి గ్రామ యువత గ్రామంలోని గ్రంథాలయం పరిశీలించి మూసి ఉంచిన బి.డి.సి. సెంటర్ ను ప్రారంభించి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సెక్రటరీ గ్రంథాలయ సంస్థకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్ బీ రోటరీ నగర్ లో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను తొలగించుటకు దరఖాస్తు సమర్పించగా ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారుల తనిఖీ సంబంధిత అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం చేపట్టిన తనిఖీ సంబంధిత అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సమీక్షించారు.లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు మండల పరిధిలో కట్టుదిట్టంగా అమలు జరిగేలా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. మండల పరిధిలో ప్రతిపాదించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం అమలు తీరును నిర్దిష్టంగా పరిశీలించాలని అన్నారు. విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ అక్కడ పారిశుధ్య నిర్వహణ, భోజన నాణ్యత, పిల్లలకు అవసరమైన వసతుల కల్పన వంటి అంశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో నాగులవంచ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు

విజయవాడ- డోర్నకల్ ప్యాసింజర్ రైలు హాల్ట్ పునరుద్ధరణ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో నాగులవంచ రైల్వేస్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు సమకూరాయి. ఈ ప్రాంతం నుంచి తరచూ.. మధిర, ఖమ్మం, కొండపల్లి, విజయవాడ, హైదరాబాద్ లకు వివిధ పనుల మీద ప్రజలు, ఉన్నత విద్య కోసం విద్యార్థులు వెళుతుంటారని.. కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రఘురాం రెడ్డి రైల్వే జీఎం దృష్టికి గతంలో తీసుకెళ్లారు. నిజాం కాలం నాటి ఈ రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించాలని, పలు సర్వీసులను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ హుటాహుటిన పనులు చేయించారు.

### స్టేషన్ లో అదనంగా లైట్లు, బెంచీల ఏర్పాటు

మూడో లైన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పుడున్న బెంచీలకు అదనంగా ప్లాట్ ఫామ్ -1 వద్ద పనులు చేపట్టినట్లు రైల్వే జీఎం తెలిపారు. స్టేషన్ భవనాన్ని ఆధునికీకరించామని, బుకింగ్ కౌంటర్ లో ఎల్ఈడి లైట్, ఒకటో ప్లాట్ ఫార్మ్ వెంట 14 లైట్లు, సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

### విజయవాడ-డోర్నకల్ సర్వీస్ కు హాల్ట్ సౌకర్యం

ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి విజ్ఞప్తి మేరకు.. నాగులవంచ రైల్వే స్టేషన్ లో విజయవాడ-డోర్నకల్ ప్యాసింజర్ రైలుకు హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు జీఎం తెలిపారు. గత నెల 25వ తేదీ నుంచే ఇది అమలవుతున్నట్లు పేర్కొన్నారు.

### ఎంపీ రఘురాం రెడ్డికి రైల్వే ప్రయాణికుల కృతజ్ఞతలు

దశాబ్ద కాలంగా నాగులవంచ రైల్వే స్టేషన్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని.. ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి.. వాటి పరిష్కారానికి కృషి చేశారని నాగులవంచకు చెందిన పలువురు రైల్వే ప్రయాణికులు, నాగులవంచ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# చేగమ్మ గ్రామం నందు పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

అక్షర కలం/ పాలేరు:





పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం చేగమ్మ గ్రామం నందు పెద్ద వెంకన్న, కుసుమ ఉపేందర్ కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జార్పల బాలాజీ నాయక్ మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు వద్యా బాలకృష్ణ,గ్రామం శాఖ అధ్యక్షులు బొలికొండ శ్రీకాంత్ బోలికొండ వెంకన్న, వీరబాబు దాసరి వెంకన్న, దమల కోటి, సనుమంతరావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో ఇల్లందు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్

ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి.

అక్షర కలం/ ఇల్లందు:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు డిప్యూటీ తాసిల్దార్ యాకుబ్ పాషా గతం నెలలో ఒక రేషన్ షాపు తనిఖీ చేసి స్టాక్ తక్కువగా ఉందని కేసు నమోదు చేశారు. షాపును సీజ్ చేశారు. రూ.30 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డాడు. విజయ్ అనే అసిస్టెంట్ ద్వారా డబ్బులు అడిగించారు. అసోసియేషన్ అధ్యక్షులు శబరిష్ ద్వారా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.ఈ కేసులో డిప్యూటీ తహసీల్దార్, యాకుబ్ పాషా, విజయ్,శబరిష్ లను అరెస్ట్ చేశారు. ఈ కేసులో లంచం ఇస్తున్న వ్యక్తిని కూడా ఏసీబీ అరెస్టు చేసింది.

# తిరుమలాయపాలెం మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో సిలార్ సాహెబ్ కు సిపిఎం వినతి..

అక్షర కలం/ తిరుమలాయపాలెం :

తిరుమలాయపాలెం మండలంలో ప్రధాన సమస్యలు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని 1200 మంది ఉన్నా ఇంతవరకు పెన్షన్లు మంజూరు కావటం లేదని అట్లాగే మండలములో విద్యార్థుల కనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని రోడ్డు పక్కనే ఐటిఐ కళాశాలను నిర్మించాలని మాతా శిశు కేంద్ర హస్పటల్ ను ఏర్పాటు చేయాలని భక్త రామదాసు ద్వారా చెరువులకు లింకు కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యలతో కూడుకున్న మెమోరాండని ఎంపీడీవో కి సమర్పించడం జరిగింది ఈ యొక్క సమస్యల సాధన కోసం సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో యొక్క సమస్యలకు పరిష్కారం చూపించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బంధారపు సైదులు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు లక్ష్మీనారాయణ కొమ్ము నాగేశ్వరరావు వెంకట్ రెడ్డి దొండేటి నిర్మల్ రావు సుందరయ్య ఉమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



అక్షరకలం
APTELRNI No. 2009/27246

## కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు జూబ్లీహిల్స్ గెలుపు రెఫ రెండమే



**అక్షర కలం నల్లగొండ**

సీఎం రేవంత్ రెడ్డి పాలనకు రెఫ్రెండంగా భావించి జూబ్లీహిల్స్ ప్రజలు భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ ను గెలిపించారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ మరియు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓబిసి నాయకులు నల్లగొండ రమేష్ నేత అన్నారు నల్గొండ జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనకు రెఫరెండమని బిఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసిందని ఇప్పటికైనా టిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు మద్దతు పలకాలని హితవు పలికారు వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రతి నగర పట్టణ కేంద్రాల్లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా విజయకేతనం జరుగు నని పల్లె నుంచి పట్టణం వరకు కాంగ్రెస్ దేనిని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో చిట్యాల సయ్యద్ చాపల యాదయ్య గుండెబోయిన రాముల్ యాదవ్ చింతల వరప్రసాద్ బొప్పన యాదగిరి కందుల విజయ్ కుమార్ కట్టంగూరు బొడ్డుపల్లి సైదులు కొల్లి మురళి అమ్మ రోజు సత్తయ్య ఎడ్ల మహాలింగం ఖతాల్గుడా మక్కపల్లి అంజయ్య రామకృష్ణ చర్లపల్లి గంజి కార్తీక్ నేత భాస్కరాచారి సంగిరెడ్డి రామిరెడ్డి మామిడాల మాగి జోసఫ్ బాబు దండ నాగభూషణం కోట్ల జానకి రాములు తదితరులు పాల్గొన్నారు●

## మరికల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు సన్మానం...



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 17.)**

నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం ప్రార్ధన సమయంలో విద్యార్థులు జగదీష్, మనోజ్ నాయక్, లను ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు... జగదీష్ క్రికెట్ లో సత్తా చాటి అండర్ 14 విభాగంలో ఉమ్మడి జిల్లా కు ఎంపికైయ్యారు. మనోజ్ నాయక్ భగవద్గీత శ్లోకాల పోటీలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు...ఇలాంటి విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల నైతిక విలువలు ఉండాలని ...మున్ముందు మరింత గా మరికల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జి హెచ్ ఎం నాగరత్నమ్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా ఫిర్యాదులను పరిష్కరించాలి .. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా,73 పిర్యాదులు జిల్లా అధికారులకు,56 రెవిన్యూ శాఖకు వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో



మాట్లాడుతూ వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయాలని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**అక్షర కలం సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ



పెట్టి పరిష్కరించాలని వారం రోజుల్లో ప్రజావాణి పిర్యాదుల స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తనని తెలిపారు.కోర్ట్ కేసులు ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే తదుపరి వాయిదా నాటికి కౌంటర్ ఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం అవసరం ఉంటే తెలియజేయాలనీ అలాగే ప్రభుత్వ కార్యాలయాల కి చెందిన భూముల వివరాలు రికార్డ్ లలో అప్డేట్ చేయాలని అన్నారు.జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించాలని అలాగే పురోగతి పై నివేదికలు వెబ్ లింక్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నషా ముక్తా భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో మాదక ద్రవ్యాలను అరికట్టుటకై ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని విద్యాసంస్థలలో అలాగే గ్రామ స్థాయి లో ప్రతిజ్ఞ చేపించాలని అధికారులను ఆదేశించారు.

### బాల్య వివాహాలు రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరణ

మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ తెలంగాణ 30 రోజులు (1నవంబర్–2025 నుంచి 1 డిసెంబర్ –2025) ప్రత్యేక ప్రచారం సదస్సు లో భాగంగా బాల్య వివాహల నిర్మూలన అవగాహన కార్యక్రమం కి చెందిన పోస్టర్ అలాగే టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ల ను కలెక్టర్ ఆవిష్కరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 24 దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 4,జిల్లా ఇరిగేషన్ అధికారికి 2,సోషల్ వెల్ఫేర్ అధికారికి 2,మిగిలిన 10 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 42 దరఖాస్తు లు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్,మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,డి పి ఓ యాదగిరి,డి ఈ ఓ ఆశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్దే ధ్యేయం

**మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తాం**

**ధాన్యం సేకరణలో ప్రతి గింజ కొనుగోలు**

**42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధం**

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నాం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 171.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 15 కోట్ల రూపాయల టి ఎఫ్ యుఐడిసి నిధులతో చేపట్టిన రోడ్డు, 16 కోట్ల రూపాయల టి ఎఫ్ యుఐడిసి నిధులతో చేపట్టిన సిసి రోడ్డు, మురికి కాలువలను ప్రారంభించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో 41 కోట్ల రూపాయల బీటీ, సీసీ రోడ్డు పనులను,15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నుండి తడకమళ్ళ వరకు ఉన్న డబుల్ రోడ్డు ను 6 లైన్లుగా మార్చే పనులకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లైఓవర్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, మున్సిపాలిటీ ఆఫీసు ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. 5 కోట్ల రూపాయల వ్యయంతో కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని , అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టు లో ఎక్కడా సమస్యలు లేకుండా నీరిస్తామని, అలాగే మొదలుపెట్టిన అన్ని ఎత్తిపోతల పథకాలను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, మిర్యాలగూడ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి తామందరము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని, తాము అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని, ధాన్యం సేకరణలో భాగంగా



ప్రతి గింజను కొంటామని, ప్రతి వరి రైతుకు న్యాయం చేస్తామన్నారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో 72 గంటల్లో నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, సమాజంలో అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు దృఢ సంకల్పంతో ఉన్నామని, సామాజిక న్యాయం సంకల్పంతో ముందుకెళ్తున్నామని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో మెయిన్ కెనాల్ లైనింగ్ కి 57 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతేకాక నియోజకవర్గంలోని దుబ్బ తండ, శాంతినగర్, రావులపెంట చెక్ డాంల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలను, ఫీడర్ చానల్ల నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న 5 లిఫ్ట్ ఇరిగేషన్లను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్లతో హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఆర్ అండ్ బి రహదారులు చేపడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్– విజయవాడ రహదారని 10,500 కోట్లతో చేపట్టనున్నామని, హైదరాబాద్– చిట్యాల రోడ్డు 7600 కోట్లతో చేపట్టనున్నామన్నారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నీటిపారుదల కింద చేపట్టిన పనులన్ని పురగతిలో ఉన్నాయని ,నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి తదితరులు మంత్రుల వెంట ఉన్నారు. కాగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెలిప్యాడ్ వద్ద మంత్రులకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పి రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు శ్రీనివాస్ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు కోసం 25 లక్షల రూపాయల చెక్కును మంత్రులకు అందజేశారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955